# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

GST No.37ACDFM5465G1Z1

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 206 | బుధవారం 23-7-2025 | పేజీలు : 12 | వెల-3


## మిథున్‌కు ఇంటి భోజనం



2 పూటల ఆహారం ఒకేసారి తీసుకెళ్లడానికి కోర్టు అనుమతి
ప్రత్యేక సెల్, సహాయకుడు, టేబుల్, పెన్ను, పేపర్లు, పత్రికలు, టీవీ, మినరల్ వాటర్, కూలర్, కమోడ్, మందులు ఏర్పాటు చేయాలి
వారానికి మూడేసి ములాఖత్‌లు..
ఏసీబీ కోర్టు తీర్పు

2లో

## పేదల కాలనీల్లో ప్లానింగ్ నిల్!



కానరాని మౌలిక సదుపాయాలు
తాగునీరు, కాలువలు, రహదారులు, విద్యుత్ కనెక్షన్లపై ప్రణాళిక శూన్యం
ముందు వెనుకా చూడకుండా ఇళ్ల నిర్మాణం ప్రారంభించిన వైసీపీ ప్రభుత్వం
ఇప్పుడు అన్ని శాఖలను సమన్వయం చేసేందుకు కూటమి ప్రభుత్వం యత్నం
సామాజిక అవసరాలకు కనిపించని భూ కేటాయింపులు
నగరానికి 30, 40 కిలోమీటర్ల దూరంలో ఇళ్లు
దాంతో అక్కడ ఉండేందుకు ఆసక్తి చూపని అత్యధికులు

2లో




# పంటలపై శాటిలైట్ సర్వే

సర్వే నంబరు ఆధారంగా పంటల గుర్తింపు
రీసర్వే తర్వాత వ్యవసాయ రికార్డుల నవీకరణ
కృత్రిమ మేధతో ఉత్పత్తులకు విలువ జోడింపు
ఉద్యాన పంటల్లో సూక్ష్మసేద్యం 'గేమ్ చేంజర్'
ఆయకట్టు చివరి వరకు సాగునీటి విడుదల
ఆగస్టు 20లోగా 'బర్లీ' కొనుగోలు పూర్తి
తోతాపురి రైతులకు 15లోగా చెల్లింపులు
విత్తనాలు, ఎరువుల విక్రయంపై ట్రాకింగ్
వ్యవసాయ, అనుబంధ శాఖల సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
త్వరలో నీటి సంఘాలతో వర్చువల్ భేటీలు
ఆర్గానిక్ సర్టిఫికేషన్‌కు టాటా సంస్థతో ఒప్పందానికి ముఖ్యమంత్రి ఆమోదం

2లో

రాష్ట్రంలో ఏ సర్వే నంబరు భూమిలో ఏయే పంటలు పండిస్తున్నారో శాటిలైట్ సర్వే చేపట్టి వివరాలు సేకరించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రాపురంలో శాటిలైట్ సర్వేతో సమగ్ర సమాచారం వెల్లడైందని, అలాగే క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని శాటిలైట్ సర్వే సమాచారంతో సరిపోల్చాలని సూచించారు. ఒక ప్రాంతంలో ఒకే తరహా పంటలు వేసేలా రైతులకు దిశానిర్దేశం చేయాలన్నారు. రైతు సేవా కేంద్రం నుంచి సూచనలు, సహకారం అన్నదాతలకు నిరంతర అందించాలని తెలిపారు. రీసర్వే అనంతరం రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేసి, వ్యవసాయ రికార్డులు కూడా నవీకరించాలని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయ, అనుబంధ రంగాలపై సీఎం చంద్రబాబు నాలుగు గంటలకుపైగా సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. రైతులకు మేలు చేసేలా స్పష్టమైన ఆదేశాలిచ్చారు. నీటి నిర్వహణపై మార్గదర్శకాలు జారీ చేశారు. పంటల ప్రణాళిక, ఉత్పత్తులకు విలువ జోడింపు, రైతులకు సహకారం అందించేందుకు కృత్రిమ మేధ(ఏఐ చాట్‌బాట్) వినియోగంపై చర్చించారు. ఏపీ ద్వారా అవసరమైన సమాచారం రైతులకు అందేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు.

## మళ్లీ తెరపైకి జిల్లాల పునర్విభజన



ఏడుగురు మంత్రులతో ఉపసంఘం
జిల్లాల పేర్ల మార్పు, డివిజన్లు, మండల,గ్రామాల సరిహద్దులపై ప్రజల విన్నపాల పరిశీలన
సరిహద్దులు, చారిత్రక నేపథ్యంపై అధ్యయనం
ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
ప్రతి అంశాన్నీ నిశితంగా పరిశీలించాలని సూచన

2లో

## కృష్ణమ్మకు మళ్లీ వరద



శ్రీశైలంలో ఓ గేటెత్తిన అధికారులు
దిగువకు 27,478 క్యూసెక్కుల విడుదల
విద్యుదుత్పాదనతో మరో 67,185 క్యూసెక్కులు
డ్యాంలో ప్రస్తుత నీటి నిల్వ 208 టీఎంసీలు
నాగార్జునసాగర్‌లో 255 టీఎంసీలు
పులిచింతలలో 19.37 మాత్రమే
భారీగా పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

2లో

## మద్యం ఓ కల్పిత కేసు

**నా వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారు**
**న్యాయాధికారి ముందు ధనుంజయరెడ్డి వాదన**



"మద్యం కుంభకోణం.. అనేది ఓ కల్పిత కేసు. ఈ విషయాన్ని నేను ఖచ్చితంగా చెబుతున్నా. ఈ కేసులో పత్రికలకు లీకులు ఇచ్చి సిట్ అధికారులు వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. నా కుటుంబం బయటతిరగడానికి భయపడుతోంది." అని మాజీ ఐఏఎస్ అధికారి కె. ధనుంజయరెడ్డి ఏసీబీ కోర్టులో వాదన వినిపించారు.



## విజయవాడ, గన్నవరంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన మంత్రి నాదెండ్ల మనోహర్

పౌర సరఫరాల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యంగా తనిఖీలు
బియ్యం బస్తాల ప్యాకింగ్ ల పరిశీలన
తన ఫోన్ తో స్కాన్ చేసి వివరాలు తెలుసుకున్న నాదెండ్ల

2లో

ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈరోజు విజయవాడలోని గొల్లపూడి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని సివిల్ సప్లై గోడౌన్‌ను, అలాగే గన్నవరం సివిల్ సప్లై గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పౌర సరఫరాల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడమే లక్ష్యంగా ఈ తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుంచి

# రైతులను ఇబ్బంది పెడితే

## కఠిన చర్యలు తప్పవు : మంత్రి పొంగులేటి

**భూపాలపల్లి జూలై 22 పల్లె వెలుగు ప్రతినిధి:** రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎస్ రామ కృష్ణా రావు, ఇతర కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదని స్పష్టం చేశారు. లబ్దిదారులకు దగ్గరలోని రీచ్ ల నుండి ఉచిత ఇసుక ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పకడ్బందీగా



2లో

# రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవు : మంత్రి పొంగులేటి

అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని మంత్రి స్పష్టం చేశారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని, సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్ధాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిపీవోలకు , జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేసి పరీక్ష సజావుగా నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పేదవానికి ఏ సమస్య రాకూడదు పేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మెస్త్రి ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమెంట్, ఇనుము విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏలాంటి సమస్య రాకుండా చూడాలని తెలిపారు. అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్ధికంగా ఎన్ని ఇబ్బందులున్నా కూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రెండు పడక గదుల ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన భోజనం, విద్య అందించేందుకు కృషి చేయాలని అన్నారు ఎం

విద్యార్థుల బాగోగులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్లు పరిశీలించాలని తెలిపారు. వంట గదులను శుభ్రంగా ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల తల్లి దండ్రులలో పాజిటివ్ నెస్ వచ్చే విధముగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచి భోజనం , మంచి విద్య , పరిశుభ్రత ఉంటుందని తల్లిదండ్రులు నమ్మే విధంగా వసతి గృహాలు ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. నెలలో ఒక్క హాలిడే రోజు జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ఒక మంచి వాతావరణాన్ని గురుకుల పాఠశాల లలో కల్పించాలని సూచించారు. ఉచిత బస్సు పథకం ప్రయాణం ద్వారా 2 కోట్ల మంది ప్రయాణించారని అన్ని బస్ డిపోలల్లో వేడుకలు చేయాలని తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఆహార సమస్యలు పై ఎక్కడో ఒక్కచోట సమస్య తలెత్తుతుందిని, డైట్ సప్లయర్ లతో జిల్లా కలెక్టర్లు సమావేశం నిర్వహించాలని తెలిపారు. పప్పులు కూరగాయలు, మాంసం లాంటి వాటిని తనిఖీలు పక్కాగా చేస్తూ నాణ్యత పాటించేలా చూడాలని అన్నారు. వంటశాలలో స్టీల్ పాత్రలను వాడేవిధంగా చూడాలని, ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి వేల కోట్ల రూపాయలు ఖర్చుపెడుతుందని ప్రభుత్వ లక్ష్యం మేర పని చేయాలని తెలిపారు. మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా కచ్చితంగా నెలలో ఒక్కసారి మెడికల్ క్యాంపు లు నిర్వహించాలని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ జిల్లా కలెక్టర్లు గురుకుల పాఠశాలలలో నిరంతర తనికీలు చేపట్టాలన్నారు. ఆగస్టు. మొదటి వారంలో దివ్యాన్ గులకు ఉపకరణాలు పంపిణీ ముఖ్యమంత్రి చేయనున్నారని జిలాల్లో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ...మొక్కలు నాటు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలన్నారు. అర్బన్ పార్కు లను అభివృద్ధి చేయాలని తెలిపారు. వన మహోత్సవంలో పెద్ద మొక్కలు నాటాలని తెలిపారు. గత సంవత్సరం 95 శాతం లక్ష్యాన్ని సాధించామని ఈ సంవత్సరం నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని శాఖల అధికారులు లక్ష్యం మేర మొక్కలు నాటాలని, మొక్కల లెక్కలు పక్కాగా ఉండేందుకు జియా ట్యాగింగ్ చేయాలని తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు పాల్గొనే అధికారిక కార్యక్రమాల్లో మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణానికి మెట్టు ... ఇంటికో చెట్టు అనే నినాదంతో విరివిగా మొక్కలు నాటాలని స్పష్టం చేశారు. విద్యుత్తు తీగల క్రింద పెద్ద చెట్లు నాటోద్దని, పెద్దవి కాగానే కొట్టాల్సి వస్తుందని తక్కువ ఎత్తు పెరిగే మొక్కలు వేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని అందుకు షెడ్యూల్ తయారు చేయాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో సమావేశం నిర్వహించారు.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 25 నుండి అన్ని మండలాలలో రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని, విచారణలో పెండింగ్ ఉన్న దరఖాస్తులు క్లియర్ చేయాలని ఆదేశించారు. మహిళల ఉచిత బస్సు పథకంపై బస్ డిపోలో వేడుకలు చేయాలని అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. భూ మాత దరఖాస్తులు విచారణలో వేగం పెంచాలని ప్రభుత్వ మార్గ దర్శకాలను పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నా తొలి ప్రాధాన్యం రాజకీయాలకే

**ఏపీకి సినిమా పరిశ్రమ వస్తుందా...?** చిత్ర పరిశ్రమ ఏపీకి కొత్తగా రావలసిన అవసరం లేదు. కొత్త మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలి. ఇక్కడ ఫిల్మ్ డెవలప్‌మెంట్ స్కూల్ రావాలి. దీని వల్ల చిత్ర నిర్మాణాలు పెరుగుతాయి. అన్నీ ఉంటే సినిమా ఇండస్ట్రీ ఏపీకి వస్తుంది. తగిన వసతులు, సౌకర్యాలు పెరగాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ రాజకీయమా.. సినిమా అంటే నా మొదటి ప్రాధా న్యం రాజకీయాలకే ఇస్తానని, ప్రజా సేవలకే అంకి తం చేస్తానని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. హరిహర వీరమల్లు సిని మా విడుదల సందర్భంగా మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నేను జనసేనపై పూర్తిస్థాయిలో ఫోకస్ నడుపుతున్న సమయంలో ప్రారంభించిన సినిమాలు ఇవి. ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన తర్వాత ప్రత్యేక పరిస్థితుల్లో సినిమా చేయాల్సి వచ్చిందన్నారు.

**సనాతన ధర్మానికి, ఈ సినిమాకు సంబంధం ఉందా..?** ఈ సినిమా ఏపీకి చాలా కీలకం. కోహినూర్ వజ్రం విజయవాడ కృష్ణా తీరం కొల్లూరు వజ్రాలగనుల వద్ద దొరికింది. ఇదే సమయంలో మన మచిలీపట్నం అంతర్జాతీయంగా ఎగుమతులు, దిగుమతులకు కేంద్రంగా ఉండేది. అలాంటి చోట జరిగిన కథే ఇది. కోహినూర్ కులీకుతుబ్‌షా నుంచి మొగల్ చక్రవర్తుల వద్దకు చేరింది. ఔరంగజేబు ఆశీనుడై ఉండేనెమలి సింహాసనంపై వజ్రం ఉంటుంది. అలాంటి వజ్రాన్ని తీసుకురావాలని హీరోకు బాధ్యత అప్పగిస్తారు. అది నాకు చాలా ఇంట్రెస్టగా అనిపించింది. ఈ సినిమా చేయడానికి ఐదేళ్లు పట్టింది. 2 కరోనా లు ఇబ్బందులు పెట్టాయి. మ్యాన్ మేడ్ డిజాస్టర్ (వైసీపీ) మరింత ఇబ్బంది పెట్టింది. సినిమా చేద్దామనుకునేలోగా గత ప్రభుత్వం చంద్రబాబును అరె స్టు చేయడం.. నన్ను వైజాగ్‌లో ఇబ్బందులు పెట్ట డం వంటివి ఎదురయ్యాయి. చివరగా ప్రభుత్వం మారిన వెంటనే చేయాలని నిర్ణయించాను. కానీ, ప్రభుత్వం వచ్చిన కొత్తలో 6 నెలల పాటు అడ్మినిస్ట్రేషన్‌పై అవగాహన పెంచుకుని.. ఆ తర్వాత మిడ్‌వ్యాలీలో సెట్స్ వేశాం. రోజూ ఉదయం 7 గంటల నుంచి 2 గంటలు షూటింగ్ చేశాం. రాత్రిళ్లూ కూడా చేశాం. ఈ సినిమాలో ధర్మం అనేదీ ఒక ఎలిమెంట్. నేను రాజకీయాల్లోకి వచ్చాను. సినిమానా, రాజకీయమా అంటే తొలి ప్రాధాన్యం రాజకీయాలకే.

# విజయవాడ, గన్నవరంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన మంత్రి నాదెండ్ల మనోహర్

రాష్ట్రవ్యాప్తంగా 41,091 పాఠశాలలు మరియు 3,800 సంక్షేమ హాస్టళ్లకు మధ్యాహ్న భోజన పథకం కింద 25 కిలోల బస్తాల్లో బియ్యం పంపిణీ జరుగుతోందని తెలిపారు. ఈ పథకాన్ని మరింత మెరుగుపరచడానికి ప్రతి బియ్యం బస్తాపై క్యూఆర్ కోడ్ ముద్రించడం జరుగుతోందని, దీనికి చిన్నారులు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వస్తోందని ఆయన అన్నారు. విజయవాడ ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి ఇబ్రహీంపట్నం, విజయవాడ అర్బన్, విజయవాడ రూరల్ పరిధిలోని 378 చౌక ధరల దుకాణాలకు బియ్యం సరఫరా అవుతోంది. గన్నవరం రైస్ గోడౌన్ నుంచి గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాల్లోని 103 చౌక ధరల దుకాణాలకు సరఫరా జరుగుతోంది. ఈ నేపథ్యంలో, మంత్రి గోడౌన్‌లోని మధ్యాహ్న భోజనానికి అందించే బియ్యం బస్తాల ప్యాకింగ్‌లను నిశితంగా పరిశీలించారు. బియ్యం బస్తాపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తన ఫోన్ ద్వారా స్వయంగా స్కాన్ చేసి, వివరాలు సరిగ్గా వస్తున్నాయో లేదో తనిఖీ చేశారు. బఫర్ గోడౌన్ నుంచి వచ్చిన స్టాక్‌ను దిగుమతి చేసుకున్న తర్వాత, మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ నుంచి డీలర్లకు ఎగుమతి చేసేటప్పుడు ప్యాకింగ్‌లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని హమాలీ కూలీలను అడిగి తెలుసుకున్నారు. బియ్యం బస్తా ప్యాకింగ్, బియ్యం నాణ్యత, గోడౌన్ పరిసరాల పరిశుభ్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని, ఇందులో ఏమైనా పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తప్పవని అధికారులను మంత్రి హెచ్చరించారు. తూకం, ఆయిల్ ప్యాకెట్లను కూడా ఆయన స్వయంగా తనిఖీ చేశారు. గత మూడు నెలల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించగా, కొంత మంది డీలర్ల వద్ద క్లోజింగ్, ఓపెనింగ్ స్టాక్‌లో గణనీయమైన వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో, విజయవాడ రైస్ గోడౌన్ నుంచి బియ్యం తీసుకుంటున్న నాలుగు డీలర్ల స్టాక్ వెరిఫికేషన్‌లో వ్యత్యాసం ఉన్నట్లు కనుగొన్నారు. ఈ అక్రమాల నేపథ్యంలో, మంత్రి ఏలూరు రోడ్డులోని పోతినేని వారి వీధిలో ఉన్న ఒక చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ దుకాణం వద్ద డీలర్ లేకపోవడం, ఉండవలసిన స్టాక్ లేకపోవడం, దుకాణం బయట విధిగా ఏర్పాటు చేయవలసిన పోస్టర్ లేకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి చౌక ధరల దుకాణం వద్ద విధిగా స్టాక్, అధికారుల వివరాలు, అభిప్రాయం మరియు ఫిర్యాదులు చేయడానికి క్యూఆర్ కోడ్ స్కానర్‌తో కూడిన పోస్టర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా ఒకటో తారీఖు నుంచి 15వ తారీఖు వరకు ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందిస్తున్నామని మంత్రి తెలిపారు. సంస్కరణలలో భాగంగా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ప్రతి నెలా 5 రోజులు ముందుగా (25వ తేదీ నుంచి 30వ తేదీ లోపు) వారి ఇంటి వద్దకు వెళ్లి రేషన్ సరుకులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకుని, కూటమి ప్రభుత్వం కఠినమైన తనిఖీలతో నిబంధనలను పటిష్టంగా అమలు చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. పౌర సరఫరాల వ్యవస్థలో పూర్తి పారదర్శకత మరియు జవాబుదారీతనం తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# మిథున్‌కు ఇంటి భోజనం

మద్యం కుంభకోణం కేసులో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న వైసీపీ ఎంపీ పీవీ మిథున్‌రెడ్డికి ఇంటి నుంచి అల్పాహారం, రెండుపూటలా భోజనాన్ని తీసుకెళ్లడానికి విజయవాడ ఏసీబీ కోర్టు అనుమతిచ్చింది. ములాఖత్‌ల సమయంలో న్యాయవాదులు, కుటుంబ సభ్యులతో మాట్లాడుకునేందుకు ప్రత్యేక గదిని కేటాయించాలన్న అభ్యర్థనను కొట్టేసింది. మిథున్‌రెడ్డి జైల్లో తనకు కల్పించాల్సిన సదుపాయాలపై పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మంచం, కుర్చీ, టేబుల్, టీవీ, సహాయకుడు (అటెండర్), ప్యూరిఫైడ్ మంచినీళ్ల సీసాలు, ముక్కులో వేసుకునే చుక్కల మందు, యోగా మ్యాట్, మల్టీవిటమిన్ మందులు, చేపనూనె మందులు, ప్రొటీన్ పౌడర్, దిండు ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. కేంద్ర కారాగారం నుంచి డీఎస్పీ వెంకటేశ్వరరావు కోర్టుకు హాజరై వాదనలు వినిపించారు. జైలు మాన్యువల్ ప్రకారమే తాము మిథున్‌రెడ్డికి సదుపాయాలు కల్పించామన్నారు. మిథున్‌రెడ్డి తరఫున న్యాయవాదులు, జైలు అధికారి వాదనలు విన్న అనంతరం మంగళవారం రాత్రి న్యాయాధికారి పి.భాస్కరరావు తీర్పు వెలువరించారు. మిథున్‌రెడ్డికి ప్రత్యేక సెల్, టేబుల్, కుర్చీ, టేబుల్ మ్యాట్, పెన్, పేపర్లు, పత్రికలు, సహాయకుడిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటి నుంచి ఉదయం అల్పాహారం, రెండు పూటలా భోజనం తీసుకెళ్లడానికి అనుమతిచ్చారు. ఈ మూడింటినీ ఒకేసారి తీసుకెళ్లాలని, తీసుకెళ్లిన వ్యక్తి జైలు అధికారులకు పూచీకత్తు రాసి ఇవ్వాలని స్పష్టం చేశారు.

వారంలో న్యాయవాదులతో మాట్లాడుకోవడానికి మూడు ములాఖత్‌లు, కుటుంబ సభ్యులతో మాట్లాడుకోవడానికి మూడు ములాఖత్‌లు ఇచ్చారు. సెల్‌లో టీవీ లేకపోతే పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకు దానిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మినరల్ వాటర్ బాటిళ్లు, సెల్ కూలర్ ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన మందులు అందజేయాలని, అందుబాటులో లేనిపక్షంలో బయటి నుంచి కొని తెప్పించాలని ఆదేశించారు. కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెస్ట్రన్ కమోడ్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. **మిథున్‌రెడ్డితో వైసీపీ నేతల ములాఖత్** రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో మిథున్‌రెడ్డిని మంగళవారం ములాఖత్ ద్వారా మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, గోపాలపురం మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, దాట్ల పృథ్వీరాజ్ కలిశారు. అనంతరం జైలు బయట వేణు మాట్లాడుతూ..

మిథున్‌రెడ్డిని జైలులో ప్రజాప్రతినిధిగా పరిగణించడం లేదని, సాధారణ ఖైదీగానే చూస్తున్నారని అన్నారు. మాజీ ఎంపీ భరత్‌రామ్ మాట్లాడుతూ.. ప్రభుత్వమే అమ్మకాలు చేసినప్పుడు మద్యం కుంభకోణం ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. మిథున్‌రెడ్డి కోర్టును కోరిన ప్రత్యేక సదుపాయాలకు సంబంధించి మంగళవారం తమకు ఎలాంటి ఉత్తర్వులూ అందలేదని జైలు సూపరింటెండెంట్ రాహుల్ తెలిపారు.

# పేదల కాలనీల్లో ప్లానింగ్ నిల్!

పేదలందరికీ ఇళ్లు అంటూ జగన్ ప్రభుత్వం సెంటు భూమిలో చేపట్టిన గృహ నిర్మాణం ఎందుకూ కొరగాని విధంగా తయారైంది. ముందస్తు ప్రణాళిక లేకుండా వేలాది ఎకరాల్లో వేసిన లేఅవుట్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఏదోవిధంగా కూటమి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తున్నా వాటికి మౌలిక వసతులు కల్పించడం పెద్ద సవాల్‌గా మారింది. కనీస అవసరాల గురించి ఆలోచించకుండా చేపట్టిన ఈ ఇళ్లల్లో ఉండేందుకు అత్యధికులు ఆసక్తి చూపడం లేదు. విశాఖపట్నం జిల్లాలో లక్ష మంది పేదలకు సెంటు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు వైసీపీ ప్రభుత్వం దాదాపు 5,500 ఎకరాలను సమీకరించింది. శివారు ప్రాంతాలైన పద్మనాభం, ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం తదితర మండలాల్లో తోటలను తొలగించి, కొండలను కొట్టి 65 లేఅవుట్లను వేసింది. వాటిలో అతి పెద్ద లేఅవుట్లు భీమిలి నియోజకవర్గంలో ఉన్నాయి. హనుమంతవాక జంక్షన్ నుంచి 42 కి.మీ. దూరానున్న ఆనందపురం మండలం తంగేడుబిల్లిలో 700 ఎకరాల్లో ఒకేచోట 16 వేల ఇళ్లు నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకున్నారు. విశాఖ నుంచి 55 కి.మీ. దూరానున్న పద్మనాభం మండలం నరసాపురంలో ఎనిమిది వేల ఇళ్ల నిర్మాణం చేపట్టారు. విశాఖ నుంచి 35 కి.మీ. దూరానున్న సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారంలో 11 వేల ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఇలా అనేక లేఅవుట్లు వేశారు. పేదలకు గృహ నిర్మాణ పథకాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం వ్యాపారంగానే పరిగణించింది. ఇళ్ల నిర్మాణ బాధ్యతలను ఆ పార్టీకి చెందిన వారికే అప్పగించింది. దాంతో నాణ్యత లేకుండా పోయింది. చాలా లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణానికి వేసిన పునాదుల కింద నుంచి అప్పట్లో వర్షంనీరు ప్రవహించింది. పునాదులు గాలిలో వేలాడాయి. వాటిపైనే నిర్మాణాలు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పూర్తిచేసి పేదలకు అందించే బాధ్యతను తీసుకుంది. పథకం పేరును 'ఎన్‌టీఆర్ హౌసింగ్–పేదలందరికీ ఇళ్లు..పీఎంఏవై' అని మార్చింది.

**లేఅవుట్లలో కేటాయింపులు ఏవి?** ఎవరైనా లేఅవుట్ వేస్తే అందులో సామాజిక అవసరాలకు అవసరమైన భూములు కేటాయించాలని వీఎంఆర్‌డీఏ చెబుతుంది. అంటే విద్యాలయాలు, ఆస్పత్రులు, గ్రంథాలయాలు, కళ్యాణ మండపాలు, బ్యాంకులు, పోస్టాఫీసులు...ఇలా అందరికీ ఉపయోగపడే వాటి కోసం తగిన భూములు మార్కింగ్ చేయాలి. సెంటు ఇళ్ల కాలనీల లేఅవుట్లను వీఎంఆర్‌డీఏనే స్వయంగా వేసింది. కానీ అందులో 'సామాజిక అవసరాలు' అంటూ కొద్దిగా ఖాళీ స్థలాలు చూపించిందే తప్ప ఎక్కడెక్కడ ఏమి రానున్నాయో?...స్పష్టంగా పేర్కొనలేదు.

**ఏ బాధ్యత ఎవరిదనేది దానిపై కనీస చర్చ శూన్యం** ఇళ్ల నిర్మాణం పూర్తిచేసిన తరువాత ఆ కాలనీలకు రహదారులు, తాగునీరు, మురుగునీటి కాలువలు, విద్యుత్ సదుపాయం వంటివి ఏర్పాటు చేయాల్సి ఉంది. ఒక్కో కాలనీలో పెద్ద పంచాయతీ, ఒక మోస్తరు మునిసిపాలిటీ ఉన్నంత జనాభా ఉంటారు. ఎటువంటి మౌలిక వసతులు లేకుండా లబ్ధిదారులకు అక్కడకు వెళ్లి ఉండాలంటే చాలా కష్టం. తాగునీటికి ఏ శాఖ నుంచి నిధులు వెచ్చించాలి?, ఎవరు బాధ్యత తీసుకోవాలనే దానిపై జగన్ సీఎంగా ఒక్క రోజు కూడా చర్చించలేదు. అధికారులు కూడా ఆ విషయం చెప్పలేదు. అలాగే మురుగునీరు పారుదల వ్యవస్థ ఎలా నిర్వహిస్తారో స్పష్టత లేదు. ఇళు మాత్రం కట్టి ఇస్తామని గృహ నిర్మాణ శాఖ చెబుతోంది. మిగిలినవి కలెక్టర్‌తో మాట్లాడి లైన్ డిపార్టుమెంట్లతో చేయించాల్సి ఉంటుందని అంటున్నారు. జ్వరం వస్తే మందు వేసే దిక్కులేని చోట ఎలా ఉండగలమని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. మౌలిక వసతుల కోసం కూటమి ప్రభుత్వం పెద్ద కసరత్తు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అవన్నీ సమకూరిస్తే తప్ప లబ్ధిదారులు అక్కడకు వెళ్లే అవకాశం లేదు. ఈ పనులు ఎంత వేగంగా చేపడతారనే దానిపైనే ఎన్‌టీఆర్ కాలనీల గృహ ప్రవేశాలు ఆధారపడి ఉన్నాయి.

**రాకపోకలకు నెలకు రూ.6 వేల ఖర్చు** పేదలకు ఇళ్లు నిర్మించేందుకు నగరంలో భూములు లేకపోవడం వల్ల శివారుల్లో కాలనీలు నిర్మించారు. ఇవి సగటున నగరానికి 30 కి.మీ. దూరాన ఉన్నాయి. అక్కడికి వెళ్లి రావడానికి సరైన ప్రజా రవాణా వ్యవస్థలు లేవు. పేదలు అక్కడి నుంచి రోజూ నగరంలోకి పనుల కోసం వచ్చి వెళ్లాలంటే మనిషికి రూ.200 ఖర్చు అవుతుంది. అంటే నెలకు రూ.6 వేలు. అదే భార్యాభర్తలు ఇద్దరూ పనులు చేసుకునేవారైతే వారికి నెలకు రూ.12 వేలు ఆటో చార్జీలకే అవుతుంది. దానికి బదులు రూ.6 వేలు పెట్టి నగరంలోనే ఇల్లు అద్దెకు తీసుకుంటే వారికి ఇంకో రూ.6 వేలు మిగులుతుంది. రానుపోను సమయం మిగులుతుంది. పిల్లలకు చదువులకు సౌకర్యంగా ఉంటుంది. అందుకని అత్యధికులు అక్కడికి వెళ్లడానికి ఆసక్తి చూపడం లేదు.

# మళ్లీ తెరపైకి జిల్లాల పునర్విభజన

రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. జిల్లాల పేర్లు మార్పు.. డివిజన్లు, మండలాలు, గ్రామాల సరిహద్దులపై ప్రజల నుంచి వచ్చిన విన్నపాలు పరిశీలించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం ఉత్తర్వులు(జీవో 1378) జారీ చేశారు. ఉపసంఘంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పురపాలక మంత్రి పొంగూరు నారాయణ, హోం మంత్రి వంగలపూడి అనిత, ఆర్ అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులు. జగన్ ప్రభుత్వం 2022లో లోక్‌సభ స్థానాల ప్రాతిపదికన జిల్లాల పునర్విభజన చేపట్టిన సంగతి తెలిసిందే. 13 జిల్లాలను 26గా చేసింది. జిల్లాల ఏర్పాటు, అందుకు జరిగిన కసరత్తుపై అప్పట్లోనే తీవ్ర విమర్శలు వచ్చాయి. చివరకు నాటి ప్రభుత్వంలోని మంత్రులు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు కూడా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో జగన్ సర్కారు అధికార యంత్రాంగాన్ని జిల్లాలకు పంపింది. దాదాపు 80 వేల అభ్యంతరాలు వచ్చాయి. వీటన్నిటినీ జగన్ ప్రభుత్వం బుట్టదాఖలు చేసింది. చంద్రబాబు సారథ్యంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక.. జిల్లాల అంశంపై ప్రజల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాల పేర్లు, వాటి సరిహద్దులు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దులు మార్చాలని కోరారు. వీటిపై తక్షణమే స్పందించకూడదని ప్రభుత్వ వర్గాలు తొలుత భావించాయి. జిల్లాల పునర్విభజన తమ పరిశీలనలో లేదని రెవెన్యూ మంత్రి అనగాని ఈ ఏడాది ఫిబ్రవరిలో అసెంబ్లీ వేదికగా స్పష్టత ఇచ్చారు. అయితే జిల్లాలు, డివిజన్, మండలాల సరిహద్దుల విషయంలో పాలనాపరంగా అనేక సమస్యలు వస్తున్నాయని అధికార వర్గాలు నివేదికలు పంపించాయి. కలెక్టర్లు, సీనియర్ అధికారులనుంచి కూడా పలు సూచనలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పునరాలోచన చేసింది. మంత్రివర్గ ఉపసంఘంతో అధ్యయనం చేయించాలని నిర్ణయించింది. అన్ని అంశాలనూ క్షుణ్ణంగా పరిశీలించి, అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నది ప్రభుత్వం ఉద్దేశమని అధికార వర్గాలు అంటున్నాయి. ఇందుకు అధిక సమయం పడుతుంది. అందుకే ఎప్పటిలోగా నివేదిక ఇవ్వాలో కాలపరిమితి నిర్దేశించలేదని సమాచారం.

## తనకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు సుబ్బ రత్నమ్మ



ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 22 నంది పత్రిక చాగలమర్రి మండలం గొడిగనూరు గ్రామానికి చెందిన సుబ్బ రత్నమ్మ తన భర్త సుభాష్ హత్య కేసుకు సంబంధించి తగు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించింది. ఆళ్లగడ్డలో మంగళవారం రాత్రి బాదిత మహిళ సుభారత్నమ్మ మీడియాతో మాట్లాడుతూ..2017 సంవత్సరంలో గొడిగనూరు గ్రామంలో తన భర్త సుభాష్, మామ నరసింహుడు లను అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు హత్య చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసు విషయంలో తాను, తనతో పాటు తమ బావ అయిన పల్లె ప్రసాద్ సాక్షులుగా ఉన్నామని చెప్పారు. కాగా తన బావ ప్రసాద్ డబ్బుకు ఆశపడి తనను కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పకుండా చేయడంతో పాటు ముద్దాయిలతో రాజీ ప్రయత్నం చేసి భారీ మొత్తం నగదును తీసుకున్నట్లు తన దృష్టికి రావడంతో ఈ విషయాన్ని అడిగేందుకు వెళ్లిన తనపై కూడా నానా దుర్భాషలాడి బయటకు గెంటి వేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై తాము నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా .. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తనను పిలిపించి విచారణ చేశారని బాధితురాలు సుబ్బరత్నమ్మ మీడియాకు తెలిపారు. కాగా తమ బావ ప్రసాద్ ఈ రోజు ఆత్మహత్యాయత్నం చేసి డ్రామాలు ఆడుతున్నారని బాధితురాలు ఆరోపించారు. ఇందులో పోలీసుల ప్రమేయం ఏమాత్రం లేదని స్వచ్ఛందంగా తానే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనకు పోలీసులు వెంటనే న్యాయం చేయాలని బాధితురాలు సుబ్బరత్నమ్మ మీడియాకు వివరించారు.

## కృష్ణమ్మకు మళ్లీ వరద

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా.. ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో.. ప్రధాన రిజర్వాయర్లలోకి వరద జలాలు భారీగా వచ్చి చేరుతున్నాయి. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ శ్రీశైలం జలాశయాన్ని దరిదాపుగా నింపేసింది. దీంతో ఎస్‌ఈ రామచంద్రమూర్తి.. ఆలయ ఈవో శ్రీనివాసరావుతో కలిసి మంగళవారం ఒక రేడియల్ క్రస్ట్ గేట్‌ను పదడుగుల మేర ఎత్తి 27,478 క్యూసెక్కులు దిగువన నాగార్జున సాగర్‌కు విడుదల చేశారు. కుడి, ఎడమ భూగర్భ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పాదనతో 67,185 క్యూసెక్కులను వదిలారు. జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి శ్రీశైలంలోకి 88,623 క్యూసెక్కుల వరద .

# పైప్‌లైక్ లీకేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయండి





**నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం**

**అబ్బాస్ నగర్ డబ్లూటిపికి హంద్రీ నది నీళ్ళు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సంతోష్ నగర్ వద్ద జాతీయ రహదారిపై లీకైన 1200 ఎంఎం (డయా మీటర్లు) పైప్‌లైన్ మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అధికారులతో కలిసి లీకేజీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రానికి నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ సోమవారం నాడు లీకేజీ ఏర్పడిందని, దీంతో వెంటనే మరమ్మత్తు పనులను ప్రారంభించామని తెలిపారు. తద్వారా బుధ, గురువారాల్లో నగర వ్యాప్తంగా తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని, దీనిని నగర ప్రజలు గమనించి సహకరించాలని కమిషనర్ కోరారు.

**కల్లూరు ప్రాంతానికి హంద్రీ నీళ్ళు** అబ్బాస్ నగర్‌లోని 3 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సమీపంలో ఉన్న కల్లూరు వార్డులకు తాగునీటిని మరింత మెరుగ్గా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, హంద్రీ నది నీటిని టిడ్కో వద్దనున్న ప్రెషర్ ఫిల్టర్ ద్వారా అబ్బస్ నగర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు నీటిని పంపింగ్ చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఫలితంగా పరిసర వార్డుల్లో ఉన్న దాదాపు ముప్పై వేల మంది ప్రజలకు సరిపడా నీటిని అందించేందుకు దోహదపడుతుందన్నారు. టిడ్కో గృహాల సమీపంలో హంద్రీ నది నీళ్ళు, ప్రెషర్ ఫిల్టర్లను మంగళవారం కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, డిఈఈలు మనోహర్ రెడ్డి, నరేష్, ఏఈలు జనార్ధన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల మహా ప్రస్థాన సేవలు మరియు దుప్పట్ల (లెనిన్ క్లాత్) పై సమీక్ష సమావేశం

### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్ గారి ఆధ్వర్యంలో మహా ప్రస్థాన సేవలు మరియు పేషంట్ల స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్ల సేవల (లెనిన్ క్లాత్) పై సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. మహా ప్రస్థాన సేవలపై సంబంధించిన సిబ్బందితో ఆరా తీశారు మరియు డెత్ రిజిస్టర్ ను పరిశీలించారు ఆసుపత్రిలో చనిపోయిన వారికి ఏ విధంగా తరలిస్తున్నారు వాటి వివరాలు తదితరు అంశాలపై సమీక్షించి సిబ్బంది సేవలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మహా ప్రస్థాన డ్రైవర్లు డ్యూటీలో ఉన్న వారు ఎవరైనా స్పందించకపోతే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఎవరైనా మరణించిన వారిని వెంటనే అటెండ్ అయ్యే విధంగా చూసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.

**ఆసుపత్రి దుప్పట్ల పై సమీక్ష** ఆసుపత్రిలోని పలు విభాగాలలో రోగులకు స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్ల సేవలపై ఆరా తీశారు. దుప్పట్లు ప్రతిరోజు ప్రతి కలర్ లను ఐడెంటిఫికేషన్ చేసి ప్రతి దినము ఒక కలర్ లాగా ఏడు రోజులు ఏడు కలర్ల దుప్పట్లను రోగులు వినియోగించాలని ఆసుపత్రి సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలలో ప్రతి కలర్ గల దుప్పట్లు అందుబాటులో ఉండేటట్లు చూసుకోని, పలు ప్రాంతాల విభాగాలలో ఏడు రోజులు ఏడు కలర్ల దుప్పట్లను ప్రతిరోజు చేంజ్ చేస్తూ ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, ఇంచార్జ్ సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.వెంకటరమణ, డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, మహాప్రస్థానం మేనేజర్, హఫీజ్, లియో టెక్ ప్రాసెస్ సూపర్వైజర్, శ్రీ.ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి







### - డా!! కె.వేణుగోపాల్, సీఈఓ సెట్కూరు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, దేవనకొండ లో మత్తు పదార్థాల వ్యసనం-పర్యవసానాలు అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డా!! కె.వేణుగోపాల్ మాట్లాడుతూ తోటి వారి ప్రోద్బలంతో కానీ, మానసిక ఒత్తిడుల ప్రభావం వల్ల కానీ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని తెలిపారు. దుర్మార్గుల స్వార్థం తో చాటు మాటు దారులు దాటుకుని పాఠశాలలు, కళాశాలలకు మత్తుపదార్థులు విస్తరిస్తున్నాయని, మత్తు పదార్థాలు మొదట్లో ఆనందం, సంతోషం వంటి భావనలు ప్రేరేపించి ఆనంద డోలికల్లో తేలేలా చేస్తాయని వీటి ప్రభావం తగ్గగానే మనసును తీవ్ర ఆందోళనలతో కుదుపేసి మరల తీసుకునేంత వరకు కుదురుగా నిలబడనీయవన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ తో వివరించారు. డ్రగ్స్ నోటి ద్వారా తీసుకుంటే జీర్ణాశయం, కాలేయం దెబ్బతింటాయి. పొగ ద్వారా తీసుకునే వాటితో ఊపిరితిత్తులు, గుండె దెబ్బతింటాయి. ఇంజక్షన్ల ద్వారా తీసుకుంటే హైపటైటిస్, హెచ్ ఐ వి వంటి రోగాలు వచ్చే అవకాశం ఉంది. కావున మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఇన్స్పెక్టర్ విశ్వనాధ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మనిషిని మానసికంగా, శారీరకంగా పూర్తిగా లోబర్చుకొని, మనిషి ప్రవర్తనను, నడవడికను మార్చి భవిష్యత్తును పూర్తిఅంధకారం చేస్తాయని వీటిని కొనటానికి నేరాలు చేయడం జరుగుతుందని తెలిపారు. మీ పరిసరాలలో మత్తు పదార్థాల అమ్మడం జరిగిన, తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటి నివారణకు ఈగల్ అనే ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి మత్తుపదార్థాల నివారణకు కృషి చేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులకు దిశ ఆప్ గురించి తెలియ చేశారు ఆప్ ను డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ శర్మ గారు మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని, వారి ప్రవర్తనను గమనిస్తూ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా సందేహం ఉంటె వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్యాం బాబు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# టిడ్కో గృహాల అభివృద్ధికి చర్యలు చేపట్టండి

### నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** టిడ్కో గృహాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జగన్నాథ గట్టుపై ఉన్న టిడ్కో గృహాలను పరిశీలించి, నివాసితులతో మాట్లాడారు.విద్యుత్ దీపాలు, రేషన్ దుకాణం, బస్సు సౌకర్యం, పోలీస్ ఔట్ పోస్ట్, ప్రాథమిక పాఠశాల, సచివాలయం, అర్బన్ హెల్త్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, సదరు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, టిడ్కో ఈఈ సూర్యనారాయణ, డిఈఈ రవి గుప్తా, స్పెషలిస్ట్ అధికారులు పెంచలయ్య, మధు, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం జలాశయం వద్ద మోగిన సైరన్

**పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్...** శ్రీశైలం జలాశయానికి ఎగువ పరివాహక ప్రాంతాల నుండి వరద పోటెత్తుతోంది. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి వస్తున్న వరద ఉధృతికి శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. దీంతో సైరన్ మోగించిన అధికారులు పరిసర ప్రజలు, మత్స్యకారులకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. ఏ క్షణమైనా జలాశయం గేట్లు ఎత్తేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

# తాగు నీటి సమస్య పరిష్కరించండి.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక ఎస్ ఆర్ బి పి కాలనీలో టిడ్కో గృహాలలో నివాసం ఉంటున్న కుటుంబాలకు నీటి కష్టాలు గత 10 రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఎఫ్ ఆర్ బి సి నివాసితులు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వద్ద ఆవేదన వ్యక్తం చేసుకున్నారు. సమస్య విన్న మాజీ శాసనసభ్యులు శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి వెంటనే మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్ తో ఫోన్ లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే విధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. సమస్య విన్న కమిషనర్ శేషన్న కాలనీలో పర్యటించి పరిస్థితిని సమీక్షిస్తనాని హామీ ఇచ్చారు. తమ సమస్యను విని పరిష్కరించే బాధ్యత తీసుకున్న శిల్పా రవి రెడ్డి కి ఎఫ్ ఆర్ బి సి నివాసితులు ధన్యవాదాలు తెలిపారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి వి ఎస్ అచ్యుతానందన్ కు ఘన నివాళు .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వి. ఎస్.అచ్యుతానందన్ కి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి డి.లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం నంద్యాల మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ, కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, మౌలాలి, పట్టణ కమిటీ సభ్యులు జైలాన్,జె వి వి జిల్లా కన్వీనర్ రామరాజు, ప్రజా సంఘాల నాయకులు సుబ్బారావు, వెంకట్రావు, సురేష్,శ్రీను వీరితో పాటు మరికొంతమంది పాల్గొనడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం లో పదహారేళ్ళకే పాల్గొని, 18 ఏళ్లకే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకుని కేరళ రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలను నిర్మించడమే కాకుండా 1964 సంవత్సరంలో సిపిఎం పార్టీ ఏర్పడిన నాటి కేంద్ర కమిటీ సభ్యులు ఒక్కరని, నాటి నుండి అనేక పోరాటాలు చేస్తూ సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు గా, కేంద్ర కమిటీ సభ్యులుగా,కేరళ రాష్ట్ర కార్యదర్శిగా అచ్యుతానందన్ ఉన్నారని,ఆయన ప్రజా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజలకు సేవ చేయడమే పనిగా పెట్టుకుని 44 ఏళ్లకే ఎమ్మెల్యేగా గెలిచి, లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ తరపున మూడుసార్లు కేరళ ప్రతిపక్ష నేతగా వ్యవహరించడమే కాకుండా 2006 నుండి 2011వ సంవత్సరంలో దేశంలోనే అతిపెద్ద వయస్కుడిగా 82వ ఏళ్లలో కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేయడం జరిగిందని, కేరళ లో ఐటీని స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చి కేరళ ను అభివృద్ధి దిశగా నడిపించిన ఘనత వారికే దక్కుతుందని, ప్రజల ఇబ్బందులను చూసి ప్రజలకు సంక్షేమ పథకాలకు నాంది పలికిన నాయకుడని అవినీతికి వ్యతిరేకంగా రాజీ పడని రీతిలో పరిపాలన సాగించి కేరళ రాష్ట్రంలో ఆదర్శవంతమైన నాయకుడిగా ముఖ్యమంత్రిని అనే గర్వం లేకుండా సాదాసీదాగా జీవించి ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి అని, ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ కాలంలో 14 నెలలపాటు జైలు జీవితం గడిపి అనంతరం పట్టుదలతో ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి పోరాటాలను నిర్వహించిన మహోన్నత వ్యక్తి అచ్యుతానందన్ గారని అన్నారు. ప్రజలందరికీ కూడా కూడు, గూడు,విద్యా, వైద్యం అన్ని సమపాళ్లలో లభించినప్పుడే నిజమైన ఆనందం అంటూ పోరాటాలను నిర్వహించి నాడని ఆయన కలగన్న కార్మిక రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని,ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పోరాటాలలో రాజీ లేకుండా నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేయాలని అన్నారు.

# సస్యరక్షణతో నాణ్యమైన దిగుబడులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 22:** సస్యరక్షణ పద్ధతులను అవలంబించి సాగులో నాణ్యత విలువలతో కూడిన సాధించాలని మన్నేత్నూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పార్న పల్లె రైతు సేవా కేంద్రం పరిధిలోని సాగు భూములను మంగళవారం రైతులతో కలిసి పర్యవేక్షించారు. విత్తన శుద్ధి భూసారం, దుక్కులు తినటం, ఎరువుల వినియోగం వంటి అంశాలలో సందేహాలు కలిగితే వ్యవసాయ అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఖరీఫ్ పంట సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని పంట నమోదు చేయించని పక్షంలో ప్రకృతి విపత్తుల సమయంలో పంట నష్టం వాటిల్లిన వారికే పరిహారం అంది అవకాశం ఉండదని వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రభుత్వ పథకాలు పొందడానికి పంటలు విక్రయించుకోవడానికి పంట నమోదు రైతాంగానికి ఉపయోగపడుతుందని అన్నారు. కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డులు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాలకు సంబంధించిన రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని కోరారు. భూసారాన్ని బట్టి ఎరువుల వినియోగం చేయాలన్నారు పశువుల వ్యర్థాలు సేంద్రీయ ఎరువులు వినియోగించి కాలుష్యం తగ్గించాలని ఏవో రైతులను కోరారు. పశువైద్యాధికారి జోష్న మాట్లాడుతూ పశువులకు వ్యాపించే లంపి వ్యాధులకు టీకాలు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తూ ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది పుష్పలత, ఎంపీ ఓ యశోద, రైతులు నాగేశ్వర్ రెడ్డి, రాఘవరెడ్డి తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**- ఆగస్టులో రాష్ట్ర మహాసభలు**
**- సెప్టెంబర్ లో జాతీయ మహాసభలు**
**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు**

నంద్యాల . జూలై 22 . (పల్లె వెలుగు :ఈ నెల 30, 31 తేదీల్లో డోన్ లో జరుగనున్న నంద్యాల 2వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, అలాగే ఆగస్టు 23 నుండి 25 వరకు ఒంగోలులో జరుగబోయే రాష్ట్ర మహాసభలు, సెప్టెంబర్ 21 నుండి 25వరకు చండీగఢ్ లో జరగబోయే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. నంద్యాల సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ శత జయంతి ఉత్సవాలు జరుగుతున్న ఈవేళ మహాసభలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అలాగే డిసెంబర్ 26న ఖమ్మంలో శత వార్షికోత్సవ ముగింపు సభ భారీ ఎత్తున జరుగనున్నట్లు తెలిపారు. అంతకుముందు డిసెంబర్ 24, 25 తేదీల్లో వివిధ దేశాల కమ్యూనిస్టు నాయకులతో అంతర్జాతీయ సదస్సు విజయవాడలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సదస్సుకు చైనా, రష్యా, వియత్నాం క్యూబాలతో పాటు వివిధ దేశాల కమ్యూనిస్టు నాయకులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సిపిఐ పార్టీని బలోపేతం చేసేందుకు సైద్ధాంతిక, రాజకీయ ప్రణాళికలను ఈ మహాసభల్లో రూపొందించనునట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో టిడిపి, వైకాపాలే పదవులు అనుభవిస్తున్నాయని, వాటికి ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు ఎదగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అంటున్న చంద్రబాబు ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి, నేడు అవే స్మార్ట్ మీటర్లను అదాని కాంట్రాక్టర్ తో ప్రజలకు, రైతులకు అంట కట్టేందుకు చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికార టిడిపి, ప్రతిపక్ష వైకాపా రెండు మోడీకి భజన చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ తప్పిదాలపై సిపిఐ బాధ్యతాయుతంగా పోరాడుతూనే ఉంటుందన్నారు. బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా సిపిఐ ఎదుగుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకోసారి గ్రామ స్థాయి నుండి పై స్థాయి వరకు సిపిఐ సంస్థగత ఎన్నికలను నిర్వహించుకుంటుందన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడి మూడు సంవత్సరాలైనా ఇంతవరకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంలో రైతు భరోసా ఏమైందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. సాగునీటి ప్రాజెక్టులపై స్పష్టత లేదని, సూపర్ సిక్స్ పథకాలు ఎందుకు అమలు కావడం లేదని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. సిపిఐ రాష్ట్రంలో, జిల్లాలో ప్రజా సమస్యలపై చర్చించి ప్రజలకు, కార్మిక, కర్షకులకు మేలు చేసేందుకు కృషి చేస్తూ పోరాటాలకు సన్నద్ధమవుతుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధి, యువజన, విద్యార్థి, కార్మిక, కర్షకుల కోసం సీపీఐ అండగా ఉండేందుకు జిల్లా సభల్లో విస్తృతంగా చర్చించబోతున్నట్లు తెలిపారు. జూన్ 30వ తేదీన డోన్ లో భారీ ప్రదర్శన ఉంటుందని, అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్, రామాంజనేయులు, రామచంద్రయ్య తదితర నాయకులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశాన్ని బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటి విడుదల కోసం గేట్లు ఎత్తుతున్నాడని, మరి అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులకు కావాల్సిన నిధులను ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. 2017 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు సుంకయ్య, రాధాకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను సందర్శించిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్





**ప్లాంట్ ను నష్టాల నుండి లాభాల్లోకి తీసుకువచ్చేందుకు అధికారులతో రివ్యూ నిర్వహించిన మంత్రి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ ఈరోజు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (%=×చీూ%) ను సందర్శించారు. ఆయన %=×చీూ% డైరెక్టర్లు మరియు సీనియర్ అధికారులతో వివరణాత్మక చర్చలు జరిపారు. ప్లాంట్ పరిణామం, ఇటీవలి మైలురాళ్ళు మరియు భవిష్యత్తు రోడ్ మ్యాప్ ను వివరిస్తూ అధికారులు.. మంత్రికి సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యకలాపాలను పునరుద్ధరించడంలో మరియు ప్లాంట్ ను పునరుద్ధరణ దిశగా నడిపించడంలో %=×చీూ% ఉద్యోగులు మరియు వాటాదారుల కృషిని మంత్రి టీజీ భరత్ ప్రశంసించారు. సెప్టెంబర్ 2024 నుండి ఉత్పత్తిని గణనీయంగా పెంచిందని మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. జూలై 2025 నాటికి సింగిల్ నుండి మూడు బ్లాస్ట్ ఫర్నేసులు పనిచేస్తున్నాయి. బ్లాస్ట్ ఫర్నేస్-3 స్థిరీకరణతో, ప్లాంట్ 100% సామర్థ్య వినియోగాన్ని సాధించడానికి మరియు ఉక్కు రంగంలో తన నాయకత్వాన్ని తిరిగి పొందే మార్గంలో ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్లాంట్ ను నష్టాలనుండి లాభాల్లోకి తీసుకొచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. క్యాప్టివ్ మైన్స్ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడానికి తేలియాడే సౌర విద్యుత్ సంస్థాపనలు మరియు సాంకేతిక అడ్డంకులను తొలగించడం వంటి ఖర్చు ఆదా వ్యూహాలను అవలంబించాలని ఆయన %=×చీూ%కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మోడల్ రూమ్ మరియు కీలక ఉత్పత్తి యూనిట్లను సందర్శించారు. ఉత్పత్తికి సంబంధించి అధికారులు ఉద్యోగులతో మాట్లాడారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్ , వాట్సప్ సేవల పై అవగాహన...



**మహిళల భద్రత కోసం ... శక్తి యాప్, శక్తి వాట్సాప్ నెంబర్ 7993485111**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అత్యవసర సమయాల్లో కాల్ చేసినా, మెసేజ్ చేసినా స్పందించేలా శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థినిలకు , మహిళలకు వాటి సేవలను వివరిస్తున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం తెలిపారు. జిల్లాలోని పలు పాఠశాలలు , కళాశాలల్లో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్ లు, ఇతర రద్దీ ప్రదేశాలలో, శక్తి యాప్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ , భద్రత ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112 మరియు %ూూూ% బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ పని చేస్తుందని ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.



**"శక్తి" వాట్సప్ నెంబర్... 7993485111.** మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవడంతో పాటు "శక్తి" వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు.

మహిళలు శక్తి వాట్సప్ నంబర్ కు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని చెప్పారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. డయల్ - 112, 181, 1098, 1930 నెంబర్ల యొక్క ఉపయోగాలు, సోషల్ మీడియా ప్రభావం, చదువుకు ఉన్న ప్రాముఖ్యత, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ రూల్స్, బాల్యవివాహాలు, ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు.

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా పియస్ డిఎస్పీ, పోలీసు అధికారులు.



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథి గృహం కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ విచ్చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కర్నూలు మహిళా పియస్ డిఎస్పీ కె. శ్రీనివాసాచారి , మహిళా పియస్ సిఐలు అబ్దుల్ గౌస్, విజయలక్ష్మీ, ఎస్సైలు, మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో మహిళల హక్కులను కాపాడాలని, మహిళల పై జరుగుతున్న నేరాలను అరికట్టే లక్ష్యంతో బాగా పని చేయాలని , బాధిత మహిళలకు అండగా నిలవాలని, త్వరితగతిన న్యాయం జరిగేలా కృషి చేయాలని మహిళా కమిషన్ చైర్ పర్సన్ పోలీసు అధికారులకు సూచించారు.

## పరిశుభ్రతను పాటిద్దాం దోమలను నివారిద్దాం..



మహానంది, పల్లె వెలుగు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ దోమలను నివారిద్దామని ఎంపీటీసీ డక్కా విజయమ్మ తెలిపారు. మంగళవారం మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సుమాంజలి వీధుల్లో మురికి కాలువలో దోమల వ్యాప్తి నివారణకు మందులను పిచికారి చేయించారు.ప్రజలకు ఆరోగ్య విద్య అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్య జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దూదేకుల పెద్ద మురళి పాల్గొన్నారు.

## ప్రథమిక వ్యవసాయ సహకార పరపతి నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార



గోనెగండ్ల పల్లె వెలుగు జూలై 22 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనెగండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్వీ రామాంజనేయులు, డైరెక్టర్లు కురువ వెంకటేశ్వర్లు కడపల రమేష్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కుంభోత్సవ కార్యక్రమం



హెూళగుంద. పల్లె వెలుగు జులై 22 మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో వెలిసిన శ్రీ కొల్లాపూరమ్మ ,శ్రీ బంగారమ్మ అమ్మ వారి కుంభోత్సవ కార్యక్రమం మంగళవారం గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కుంభోత్సవ కార్యక్రమంలో భాగంగా అమ్మవార్లకు గంగి పూజ నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. గంగి పూజ అనంతరం కుంభాలలో గంగాజలాన్ని డొల్లతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవార్లకు అభిషేకం చేసి, మహా మంగళహారతి ఇచ్చారు. గ్రామంలో భక్తులు పిండి వంటలతో అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించుకున్నారు. గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తూ పాడిపంటలతో ప్రజలు సంతోషంగా ఉండేలా అమ్మవార్లను ప్రార్థించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు ఐక్యమత్యంతో జరుపుకున్నారు

# పంట నమోదుతోనే బీమా..

## మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి..

**మహానంది, పల్లె వెలుగు** పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే బీమా వర్తిస్తుందని,పంట నష్టపరిహారం గానీ, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు వర్తిస్తాయని మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి తాము వేసిన పంటలను సర్వేనెంబర్ వారీగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలన్నారు. కౌలు కార్డు తీసుకున్న రైతులకు వారి పేరు మీదనే పంట నమోదు చేయడం జరుగుతుందని, ఎవరైనా కౌలు రైతులు ఉంటే వెంటనే సంబంధిత ఆర్ ఎస్ కె సిబ్బందిని గాని, వీఆర్వో ను గాని కలిసి సిసిఆర్సి కార్డ్స్ తీసుకోవాలన్నారు. వరిలో పైపాటుగా భాస్వరం ఎరువులు వాడరాదన్నారు.అన్నదాత సుఖీభవ కు సంబంధించి గ్రీవెన్స్ ఉన్న రైతులు వెంటనే రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి గ్రీవెన్స్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే వ్యవసాయ సంక్షేమ ఫలాలు అందే అవకాశం ఉందన్నారు.ఉద్యాన అధికారి హరేంద్ర గమాట్లాడుతూ.. అరటిలో సిగతోక ఆకు మచ్చ తెగులు నివారణకు క్లోరోతలోనిల్ అనే మందును 2 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. సూక్ష్మదాతు లోప నివారణకు ఫార్ములా-4 రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు.



ఖరీఫ్ -2025 సంవత్సరానికి గాను నంద్యాల జిల్లాలో వాతావరణ ఆధారిత భీమా కింద అరటి పంట ఎంపిక అవ్వడం జరిగిందన్నారు. అరటి పంటకు ఎకరాకు రూ. 2,750 ప్రీమియం చెల్లించి, కామన్ సర్వీస్ సెంటర్/మీసేవ సెంటర్/బ్యాంకు/భీమా కంపెనీ ద్వారా నియమించిన మధ్యవర్తులు ద్వారా చెల్లించి ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు. చివరి తేదీ జులై -31 కావున మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది, ఏఐసి ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్ శశిధర్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, లావణ్య, గ్రామ ఉద్యాన అధికారి విశ్వద, రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పొగాకు కంపెనీల మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దు.... అధికారుల సమక్షంలో వ్రాతపూర్వకమైన ఒప్పందం చేసుకోండి.



**రుద్రవరం.పల్లె వెలుగు :** ప్రైవేటు పొగాకు కంపెనీల మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పొగాకు కంపెనీలు ధన దాహంతో అగ్రిమెంట్ పేరుతో క్వింటాలుకు 15 వేల రూపాయలు నుండి 18 వేల రూపాయల వరకు చెల్లించి తామే రైతులు పండించిన మొత్తం పొగాకును కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి ఉల్లంఘించడం వల్ల గత సంవత్సరం ఖరీఫ్ లో పొగాకు నాటిన రైతులందరూ తీవ్రంగా నష్టపోతున్నారు . నేటికీ పండించిన మొత్తం పొగాకు అమ్ముడుపోక, రేట్లు 18 వేల నుండి 2500 కు పడిపోవడంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో ఇష్టారాజ్యంగా ప్రైవేటు కంపెనీలు రైతాంగాన్ని దోపిడీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మళ్లీ 2025 ఖరీఫ్ సీజన్లో పొగాకునాటించడం కోసం నారుమల్లు తయారుచేసి, కొన్ని కంపెనీల బ్రోకర్లు గ్రామాల్లో మళ్ళీ రైతుల వద్దకు పొగాకు నాటమని తిరుగుతున్నారు. కావున వారి మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నారు అమ్ముకొని సంపాదించడం కోసం మాయ మాటలు చెప్పి, మేమే పొగాకు కొనుగోలు చేస్తాం అని ఐడీలు క్రియేట్ చేసి, పంట వచ్చిన తర్వాత మేము ఇన్నిఎకరాలు నాటుకోమని చెప్పలేదు అని బుకాయిస్తున్నారు. కొనుగోలు సమయానికి అందుబాటులో లేకుండా పారిపోయే కేటుగాళ్లు జిల్లాలో వివిధ రకాల కంపెనీల పేర్లు చెప్పుకొని రైతుల వద్దకు తిరుగుతున్నారు. వీరి పట్ల రైతాంగం అప్రమత్తంగా ఉండాలని, మీ వద్దకు వచ్చి అన్ని కంపెనీల ప్రతినిధులతో ప్రభుత్వ అధికారుల సమక్షంలో వ్రాత పూర్వకమైన అగ్రిమెంటు కచ్చితంగా చేసుకోవాలని, అగ్రిమెంటులో కంపెనీ యాజమాన్యం వారి సంతకాలు, అడ్రస్సు, రేటు, క్వాలిటీ, కొనుగోలు సమయం లాంటి వివరాలు పొందుపరిచేలా చూసుకోవాలని ఇలాంటివన్నీ కచ్చితంగా వ్రాతపూర్వకంగా రాసిస్తే రైతులు మోసపోకుండా ఉండే అవకాశం ఉంది. కావున జిల్లాలోని రైతులందరూ మీ వద్దకు వచ్చి అన్ని రకాల ప్రైవేట్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సంబంధిత మండలాల వ్యవసాయ అధికారుల సూచనలు కూడా తీసుకోవాలని రైతులను కోరారు.

# యాస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేయాలి




## సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి సాధించిన జిల్లాలకు అవార్డులు... నీతి అయోగ్ సీఈవో బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం...

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** యాస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని,సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి సాధించిన జిల్లాలకు అవార్డులు ఇవ్వనున్నట్లు నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీ నుండి నుండి నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం మరియు అదనపు కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ జులై 28, 2025 నుండి ఆగస్టు 02, 2025 వరకు జరగనున్న సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ గురించి వివరించారు..నిర్దేశించిన ఆరు సూచికలు సాధించిన జిల్లాలకు అవార్డులు, ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. వీరికి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో అవార్డులు ఇస్తున్నామని, జూలై 28 నుండి ఆగస్టు 2 లో గా అవార్డులు గవర్నర్, మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమాలను నిర్వహించాలని సీఈవో సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులతో మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని సిపిఓ ను ఆదేశించారు. ఈ సమావేశం లో సీపీవో హిమప్రభాకర్ రాజు, ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ నాగేశ్వర రావు,డీపీవో భాస్కర్, డి ఈ ఓ శామ్యూల్ పాల్, హౌసింగ్ పిడి చిరంజీవి, డిఎంహెచ్ఓ శాంతికళ,పశు సంవర్ధక శాఖ జెడి శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ జెడి వరలక్ష్మి, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసులు, ఆర్ఐఓ లాలెప్ప, డివిఈవో సురేష్ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, హొలగుంద,మద్దికేర, చిప్పగిరి మండల డెవలప్మెంట్ అధికారులు మరియు కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



## కలుషిత నీటితో అల్లాడుతున్న ప్రజలు

### కలెక్టర్ కు వాట్సాప్ మెసేజ్ ద్వారా సమాచారం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 22:** వెలుగోడు పట్టణంలోని సిపి నగర్ కాలనీలో 5వ సచివాలయం పరిధిలోని కాలనీ ప్రజలు కలుషిత త్రాగునీటి సమస్యను గత 6 సంవత్సరాలుగా అనుభవిస్తున్నామని కాలనీవాసులు పేర్కొన్నారు. మే నెలలో కాలనీవాసులు మరియు పాత్రికేయులు ప్రస్తుత యు ఆర్ డి మరియు పంచాయతీ సెక్రటరీ సెక్రటరీ దృష్టికి తీసుకుపోవడం జరిగిందని పేర్కొన్నారు. సమస్యను మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టర్ దృష్టికి వాట్సాప్ వీడియో ద్వారా తెలియపరిచినట్లు కాలనీవాసులు తెలిపారు. వెలుగోడులో లక్షలాది రూపాయలను వెచ్చించి జల శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్కడ నుండి ట్యాంకు నీటిని నింపి దాని ద్వారా గ్రామ ప్రజలకు మంచినీటి పైపుల ద్వారా అందిస్తారు. ఐదవ సచివాలయం పక్కనే నిర్మించుకున్న ట్యాంకు ద్వారా సిపి నగర్ ద్వారకా నగర్ లక్ష్మీ నగర్ కాలనీలకు నీటిని పంపిణీ చేసే వాళ్లను ఏర్పాటు చేశారు. వాటికి చుట్టూ రక్షణ కూడాను కట్టి పైన మూతబండలు వేసి అందులో కలుషితమైన నీరు కాని చర్చలు కానీ పడకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే ఆర్డబ్ల్యూఎస్ గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో వాల్వులకు రక్షణగా గోడ లు కట్టకుండా బహిరంగంగా వదిలి వేయడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు చుట్టుపక్కల గృహాల మధ్యలోని నీరు మరియు అక్కడ పడవేసిన వటు వంటి మలమూత్రాల వేసేది పాత చెప్పులు ప్లాస్టిక్ వస్తువులు తదితరులు అంతా మురిగి ఎక్కడ ఏర్పాటు చేసిన వాల్స్ ల లోనికి పోయి పైపుల ద్వారా కలుషితమైన నీరు చెత్తాచెదారాలు పురుగులు ప్రజలకు చేరుతూ ఉందని అన్నారు. ప్రజలు ఈ నీటిని తాగి అనారోగ్యం పాలవుతూ ఉన్నారని జిల్లా ఉన్నతాధికారి స్పందించే ప్రజా సమస్యలను పట్టించుకోకుండా విధులు నిర్వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తూ ఉన్నారు. త్రాగునీటి కాలుష్యాన్ని నివారించే ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వివిధ ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు

## నందీశ్వరునికి ప్రదోషకాల పూజలు..



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన నందీశ్వరుడికి ప్రదోషకాలంలో అభిషేకం, అర్చన, పూజలు ఆలయ అధికారులచే వేద పండితులు వైభవంగా నిర్వహించారు.మంగళవారం ఆషాఢ బహుళ త్రయోదశి, మహాప్రదోషం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. ముందుగా వేద పండితుల ఆధ్వర్యంలో పీఠార్చన, గణపతిపూజ, పుణ్యహవాచనం, ద్రవ్యపూజ, అంగపూజల అనంతరం పంచామృతంతోపాటు వివిధ సుగంధ ద్రవ్యాలతో, అభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల తనిఖీ



**హొళగుంద. పల్లె వెలుగు జులై 22** మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారులు సుధారాణి, కబీర్ సాబ్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వారు పరిశీలించారు. ఈ పథకం అమలు తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, ఆహార నాణ్యత, పరిశుభ్రతను వారు పరిశీలించి పాఠశాలలకు సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## పాకిస్థాన్ విమానాలపై నిషేధాన్ని పొడిగించిన భారత్

భారత్ తన గగనతలాన్ని ఉపయోగించి పాకిస్థాన్ నడిపే విమానాలపై నిషేధాన్ని పొడిగించింది. ఆగస్టు 23 వరకు పాక్ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా బ్యాన్‌ను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ ఎక్స్ (ట్విట్టర్)లో ఈ విషయాన్ని తెలియజేశారు. "పాకిస్థాన్ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా పరిమితం చేస్తున్న ఎయిర్‌మెన్ నోటీసు (%బీూూవీ%)ను అధికారికంగా ఆగస్టు 23 వరకు పొడిగించడం జరిగింది. ప్రస్తుత భద్రతా ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఇది ఉంటుంది" అని మంత్రి తెలిపారు. దాయాది దేశం తన గగనతలంలో భారతీయ విమానాలపై నిషేధాన్ని పొడిగిస్తూ గత వారం తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి భారత్ ఈ చర్య తీసుకుంది. ఆగస్టు 24 వరకు భారత ఎయిర్‌లైన్స్‌పై బ్యాన్‌ను పొడిగించినట్లు పాకిస్థాన్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ (పీఏఏ) గత వారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నిషేధం భారత సైనిక, పౌర విమానాలన్నింటికీ వర్తిస్తుందని తెలిపింది. ఈ బ్యాన్ ఆగస్టు 24 ఉదయం 5:19 గంటల వరకు (భారత కాలమానం ప్రకారం) అమలులో ఉంటుందని పీఏఏ తెలియజేసింది. మొదట ఈ నెల 24 వరకు పాకిస్థాన్ విమానాలకు భారత్ తన గగనతలాన్ని మూసివేసింది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించిన నేపథ్యంలో ఇండియా తొలుత ఏప్రిల్ 30న ఈ ఆంక్షలను విధించింది.

## సుపరిపాలన లో తొలిఅడుగు 21 వ రోజు.

### గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన టిట్కో ఇల్లు త్వరలోనే పూర్తి చేసి ఇస్తాం మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని 27 వ వార్డ్ లో కౌన్సిలర్ జైనాబి, మాజీ కౌన్సిలర్ దస్తగిరి ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం 21 వ రోజు దేవనగర్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొనడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఉయ్యూరు లోని 27 వ వార్డులో ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి అసమర్థత పాలన వల్ల ఆగిపోయిన టిట్కో ఇల్లు త్వరలోనే పూర్తి చేసి అర్హులైన పేదలందరికీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నారా చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దెబ్బతిన్న రహదారులను బాగు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం 27వ వార్డు మొత్తం పర్యటించి స్థానిక ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధించిన అధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు.సానుకూలంగా సమస్యలపై స్పందించిన మంత్రి ఫరూక్ గారిపై ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు, బూత్,యూనిట్ ఇంచార్జి లు, వార్డు అధ్యక్షులు, ఇంకా వార్డులోని పలువురు నాయకులు ,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## రోడ్లు భవనాలమంత్రిగారు ఉయ్యాలవాడ రోడ్డు పరిస్థితి చూడండి



**దొర్నిపాడు జూలై 22 పల్లె వెలుగు న్యూస్** ప్రజల ప్రయాణ సౌకర్యార్థం ప్రభుత్వము దొర్నిపాడు నుండి ఉయ్యాలవాడ వరకు ఆర్, అండ్ బి ,రోడ్లు వేశారు, కానీ రోడ్డు పరిస్థితి గుంతల మయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారిన ఉయ్యాలవాడ రోడ్డు పరిస్థితిని చూడండి రోడ్లు భవనాల మంత్రి అని దొర్నిపాడు పాంపల్లి, ఉయ్యాలవాడ, ప్రజలు ప్రయాణికులు రైతులు కోరుచున్నారు, రోడ్డు బాగా ఉండడంతో ఆర్లగడ్డ నుండి ఉయ్యాలవాడ దొర్నిపాడు మీదుగా నంద్యాలకు ప్రయాణికులు వెళ్లేందుకు గత పది సంవత్సరాలు క్రితం ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు, ప్రజా ప్రతినిధులు ఆర్టీసీ అధికారుల ఆదేశాల మేరకు కొద్ది రోజులు మాత్రమే బస్సుల రాకపోకలు జరిగాయి అప్పటినుండి ఇప్పటివరకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు, బస్సు సౌకర్యం దేవుడు ఎరుగు ఈ రోడ్డు మరమ్మత్తులకు నోచుకుంటే ప్రయాణానికే కాకుండా రైతులు పండించిన పంటలను ఇండ్లకు చేరవేసుకోవడానికి సౌకర్యంగా ఉంటుంది అంటున్నారు రైతన్నలు బస్సు సౌకర్యం లేకపోయినా కనీసం రైతుల కొరకైన రోడ్డును బాగు చేసి రైతుల రాకపోకల కష్టాలను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు ,రోడ్డు ఇరువైపులా దొర్నిపాడు నుండి ఉయ్యాలవాడ వరకు సుమారు 500 ఎకరాలకు పైగా సాగుభూమి ఉందంటున్నారు రైతులు రైతులను దృష్టిలో పెట్టుకుని కనీసం మరమ్మత్తులైన చేయగలరని మామనవి

# సూపర్ పాలన కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి..





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని దుర్వేసి గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏడాది పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గౌరు వెంకటరెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాల గీత, కృష్ణ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,భాస్కర్ యాదవ్ సత్యనారాయణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి వచ్చిన మంత్రి మరియు ఎమ్మెల్యేలకు పూలమాలలతో అపూర్వ ఘన స్వాగతం పలికారు. సుపరిపాలన గురించి ప్రచార నిమిత్తము కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలను క్లుప్తంగా వివరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న మంత్రివర్యులు ఎమ్మెల్యేలు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని, అభివృద్ధికి మారుపేరే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 5 సంవత్సరాలలో చేయని అభివృద్ధి, ఒక సంవత్సర వ్యవధి కాలంలోనే చేయడం జరిగిందని గుర్తు చేశారు. దానిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు బురదల్లే ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు.ప్రతిపక్షం పార్టీకి చెందిన నాయకులు తప్పులు చేస్తూ అధికార పార్టీపై బురద జల్లడం ఎంతవరకు సమంజసం అని,5 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటివి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. గ్రామపంచాయతీలో 5 సంవత్సరాలలో చేయని అభివృద్ధి కావడం జరిగిందని గుర్తు చేశారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపిస్తామని తెలియజేశారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలి తప్ప ఇలా బురద చల్లే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే గ్రామంలో దర్శనమిస్తున్నాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామంలో ఎక్కడ అభివృద్ధి చేశారో, నిరూపించగలరా రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం పెన్షన్లు పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈనెల ఆఖరిలోపు అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలను అమలు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామానికి సంబంధించిన సుంకులమ్మ గుడి నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజల కోరగా ఇందుకు మంత్రివర్యులు ఖచ్చితంగా మీ గ్రామానికి సుంకుమ కూడా నిర్మించి ఎమ్మెల్యే గారికి త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలని మన ప్రభుత్వంలోనే ప్రారంభోత్సవ కార్యక్రమానికి మళ్లీ నేను తిరిగి వస్తానని హామీ ఇవ్వడం జరిగింది. పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి మొదటి సంతకం నిరుద్యోగులకు డీఎస్సీ గురించి 16,340 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఫైల్ పై సంతకం చేయడం జరిగింది, అదేవిధంగా 3000 రూపాయల ఉన్న పింఛన్లు 4000వేల రూపాయలు పెంచిన ఘనత మన ప్రియతమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారిది. అన్న క్యాంటీన్ ద్వారా కేవలం ఐదు రూపాయలకే భోజనం పేదవాడి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు నియోజకవర్గం కొత్తగా మన రాష్ట్రానికి 113 క్యాంటీన్ త్వరలో రాబోతున్నాయి గుర్తు చేశారు. గోరకల్లు రిజర్వాయర్ కింద రైతులు చాలామంది ఉన్నారు ఈ రిజర్వాయర్ కొరకు 36 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వారికి నియోజకవర్గ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాణ్యం నియోజకవర్గంలో తల్లికి వందనం పథకం సంబంధించి 32145 తనుల ఖాతాల్లో ఒక విద్యార్థికి 13 వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండలం తాసిల్దార్ వెంకటరమణ,ఎంపీడీవో వాసుదేవ గుప్తా,టిడిపి పార్టీ సీనియర్ నాయకులు సీతారామరెడ్డి, మన కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస రెడ్డి రామచంద్ర రెడ్డి, భోజనం భాస్కర్ యాదవ్, చిందుకూరు అనసూయమ్మ,ఒడ్డు లక్ష్మీదేవి, బొల్లవరం సుభద్రమ్మ, పర్వతమ్మ,కృష్ణారెడ్డి,జయప్రకాష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి,రఫిక్, మూల పెద్దమ్మ ఆలయ చైర్మన్ బొమ్మ రెడ్డి,రజాక్, కంది శ్రీనివాసులు, దుర్వేసి శ్రీనివాసులు, ఉప్పరి రామకృష్ణ, సిద్ధం శ్రీనివాసులు, ఉప్పరి రాముడు, బండపల్లి ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి, అంబటి శివారెడ్డి,బోయ మల్లికార్జున, కృష్ణమాచారి యుగంధర్ రెడ్డి జయన్న,మాలిక్ భాష, (ఐ టి డి పి)రాజు నాయుడు మహబూబ్ బాషా, బాబు నాయక్, మరియు పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి ప్రత్యేక పోలీస్ బలగాలతో గ్రామంలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల చుట్టుపక్కల గ్రామాల కార్యకర్తలు మహిళలు ఉన్నతాధికారులు సచివాలయ అంగన్వాడి ఆశ వర్కర్లు మొదలగుణ గారు పాల్గొన్నారు.

## క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ద్రుడత్వం.
## మాజీఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల నియోజకవర్గ స్థాయి జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా మధు, ప్రధానకార్యదర్శి శివశంకర్రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అబ్రహాం, సహాయకార్యదర్శులు సాయివర్మ, ప్రధీప్, ఉపాధ్యక్షుడు గిరి, కోశాధికారి మిద్దె చార్లెస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మంగళవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డిని మర్యాధపూర్వకంగా కలిసి ఆయను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ అనునిత్యం వార్తల సేకరణలో ఎంతో బిజీగా జీవితాన్ని గడుపుతున్న జర్నలిస్ట్ లు క్రీడలు కొంత మేర మానసిక ప్రశాంతతను కలిగించి, ఒత్తిడిని దూరం చేస్తాయని తెలిపారు. క్రీడలు, వ్యాయామం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా ఉండాలని సూచించారు. జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేక అభినందిస్తూ, క్రీడల నిర్వహణకు, తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు రఘునాథరెడ్డి, అలాబకాష్, శివ,మల్లేష్ నాయక్, చోటన్నాసింగ్, నూర్బాష, నిరంజన్, భరత్,తదితరులు పాల్గొన్నారు.

## కమ్మవారిపల్లె గ్రామంలో రైతులకు ఉచితంగా మినికిట్స్ పంపిణీ



**ముద్దనూరు జూలై 22 పల్లె వెలుగు** ముద్దనూరు మండలం కమ్మవారి పల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జెడి ఏ బి.చంద్రా నాయక్ గారు డాట్ సెంటర్ శాస్త్రవేత్త కె.అంకయ్య కుమార్ గారు మరియు ఏడీ ఏ కె .రామ మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా కంది మరియు మినుములు మినీ కిట్స్ చిరుసంచులను రైతులకు అందచేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడి ఏ గారు మాట్లాడుతూ విత్తనాలు తీసుకున్న రైతులు పంట సాగు చేసి పంట నమోదు చేయించుకొని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.కొత్త రకాలను సాగు చేసి మంచి దిగుబడులు సాధించాలి అన్నారు.రైతులు అందరూ లబ్ధి పొందాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎడి ఏ కె రామ మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఒకొక్క రైతుకు 4 కిలోల చొప్పున కిట్స్ అందిస్తామని అన్నారు.రైతులు విత్తనాలు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఏవో వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలో ఆయా పంటలు సాగు చేసే రైతులకు ఉచితంగా వంద శాతం రాయితితో కందులు,మినుములు,జొన్నలు,రాగులు డీ క్రిష్ యాప్ ద్వారా బయమట్రిక్ పద్ధతిలో విత్తనాలను పంపిణీ చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏవో టెక్నికల్ జి లక్ష్మణ్ కుమార్ గారు రైతు సేవా కేంద్ర సిబ్బంది శిరీష, గ్రామ నాయకులు పి.చంద్ర శేఖర్ నాయుడు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గోన్నారు.

## కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి..
## డాక్టర్ .జి. కృష్ణమోహన్ రెడ్డి..



**మహానంది, పల్లె వెలుగు** ప్రతి ఒక్కరికి చూపు ఎంతో ముఖ్యమని,కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలని జిల్లా అందత్వ నివారణ సంఘం కంటి వైద్య అధికారి డాక్టర్ .జి. కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, అందత్వ నివారణ సంఘం కంటి వైద్య నిపుణులు డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ. జడ్పీ పాఠశాలో 373 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, వారిలో 38 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. వీరికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థిని, విద్యార్థుల్లో కంటి దృష్టి లోపాలు విపరీతంగా ఏర్పడుతున్నాయన్నారు. సెల్ ఫోన్స్, లాప్ ట్యాబ్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వాటి ఉపకరణాలు , టెలివిజన్ మొదలైన ఎలక్ట్రానిక్ పరికరాలను అతి దగ్గరగా, తక్కువ వెలుతురులో వీక్షించడం పోషకాహార లోపం మొదలైన వాటి వలన కంటి దృష్టిలోపాలు, వాటి సంబంధించిన కంటి వ్యాధులు ఏర్పడుతున్నాయని అన్నారు. కంటి దృష్టి లోపాలు ఏర్పడకుండా ఉండాలంటే పుట్టిన ప్రతి బిడ్డకు ప్రతి ఆరు నెలలకోసారి మొదటి విడతగా, ఒక లక్ష ఇంటర్నేషనల్ యూనిట్స్ విటమిన్ ఏ ద్రావణం ఇప్పించాలని, రెండో విడత నుంచి ఐదు సంవత్సరాలు వచ్చే అంతవరకు ఆరు నెలలకోసారి రెండు లక్షల ఇంటర్నేషనల్ యూనిట్స్ విటమిన్ ఏ ద్రావణం ఇప్పించాలన్నారు. వైద్యాధికారులు డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డి, డాక్టర్ వెంకట రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థిని, విద్యార్థులు ఆకుపచ్చని ఆకుకూరలు, కూరగాయలు ఆహారంగా తీసుకోవడం వల్ల కంటి సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, సిహెచ్ఓ నాగమల్లేశ్వరి ,సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆశా కార్యకర్తలు అస్మత్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి గారి మున్సిపల్ కమిషనర్ భేటీ



**ప్రొద్దుటూరు జూలై 22 పల్లె వెలుగు ప్రతినిధి** ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి .వర్షా కాలం మొదలవుతున్నందున పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని కాలువలలో పూడిక తీత పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ నీ ఆదేశించించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

## సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటాం.. రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు, షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సూరి మన్సూర్ అలీ ఖాన్




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్ట్ తరపున సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటామని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు, షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సూరి మన్సూర్ అలీ ఖాన్ తెలిపారు. కర్నూలు నగరంలోని ప్రభుత్వ బాలికల ఉర్దూ పాఠశాలలో ట్రస్ట్ తరపున ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ ను ఆయన నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా వెయ్యి రూపాయలు, రెండవ బహుమతిగా ఐదు వందల రూపాయలు, మూడో బహుమతిగా మూడు వందల రూపాయలు అందించారు. నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లను కూడా ప్రధానం చేశారు. అనంతరం సూరి మన్సూర్ అలీఖాన్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ తరపున వివిధ రకాల సేవా కార్యక్రమాలు కొన్నేళ్ళుగా చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఉర్దూ పాఠశాలలో ఈ ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ను నిర్వహించడం జరిగిందన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పార్టిసిపేట్ చేయాలని ఆయన కోరారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం..



**హొళగుంద. పల్లె వెలుగు జులై 22** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నడ ఉపాధ్యాయులు బదిలీ సన్మానం కార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాయక్షుడు యస్ కె గిరి మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులను తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులు కు ఉంటుంది విద్యార్థులు ను దేశనికి గ్రామానికి మంచి విద్యార్థిని తీర్చి సమాజం లో ఉపయోగ పడే వ్యక్తి గా ఉపాధ్యాయులు మాలుచుతారు బదిలీ ఆయన ఉపాధ్యాయులు శివశంకర్ రెడ్డి ముస జీలన్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగ చదువుకొని పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రాలకు పేరు తీసుకొని రావాలని కోరారు బదిలీ అయన ఉపాధ్యాయులకు జిల్లా ఉపాధ్యాక్షుడు యస్ కె గిరి, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వెంకటేష్, శ్రీవాణి, ధనుంజయ, హరి, విద్యార్థులు ఫల్గొన్నారు.

## భక్తుడు కాని వాడు జ్ఞానికాలేడు.
### డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.
### ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** భక్తిలేనిది జ్ఞానం కలుగదని, మనిషిగా పుట్టిన ప్రతి వ్యక్తి భక్తి భావనను అలవరచుకోవాలని, జ్ఞానానికి మించిన సంపద ఈ సృష్టిలో ఏమీ లేదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం, నందికుంట గ్రామంలోని శ్రీ నందీశ్వర స్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాల సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తిరాజదాస్ శ్రీమద్రామాయణంపై చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైరెడ్డి నిత్యలక్ష్మి, నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు టి.మధుసూదన్ రెడ్డి, స్థానిక అర్చకులు బాణాల లక్ష్మీనారాయణాచార్యులు, భజన బృందం సభ్యులు నారాయణ, శివన్న, పుల్లయ్య, దత్తు శివన్న, మహేష్, ప్రవీణ్, హేమంత్ సాయి, బాణ రామిరెడ్డి,, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చిట్టెన్న, మేడం శ్రీనివాసులు, కొమ్ము వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డితో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభం సందర్భంగా గ్రామంలో హరినామ సంకీర్తన నిర్వహించారు.

## నిబంధనలు పాటించని ప్రొద్దుటూరు జూనియర్ కాలేజీలు..

**ప్రొద్దుటూరు జూలై 22 పల్లె వెలుగు** ప్రొద్దుటూరులోని పలు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఉన్నారని, ఈ ప్రైవేట్ కళాశాలలో ఎటువంటి ల్యాబ్ సౌకర్యాలు లేవని కానీ చక్కదిద్దాల్సిన అధికారులు లంచాల మత్తులో పడిపోయి ఉన్నారు. కొన్ని కళాశాలలు పదేళ్లు దాటిన తర్వాత నిబంధనల ప్రకారం సొంత భవనాలు ఉండాల్సిన అవసరం ఉందని కానీ మునిసిపల్ వాణిజ్య గదులలో కాలేజీలు నిర్వహిస్తున్నారని ఇంకొందరు కాలేజీ పైన కుటుంబాలు నివసించే విధంగా బాడుగలకు ఇచ్చారని, ఈ విషయాల పైన అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా కూడా స్పందించిన దాఖలాలు లేవని తెలియ వస్తున్నది. అర్హత లేని లెక్చరర్లతో బోధనలు చేపిస్తూ ఉన్నారని, ఫీజుల విషయంలో ప్రభుత్వ నిబంధనలను అసలు పట్టించుకోవడంలేదని పేద విద్యార్థిని విద్యార్థుల పట్ల కూడా అలాగే వివాహరిస్తుండడం దారుణం...

# కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలలను కట్టడి చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కాపాడాలి

## పూర్వపు ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య అవినీతి అక్రమాల పై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి

## ఆర్ఐఓ వెంకటేశ్వర్లకు పిడిఎస్ యు ఆధ్వర్యంలో వినతి




**కడప ఇన్చార్జ్ జూలై 22 పల్లె వెలుగు** జిల్లాలో కార్పొరేట్ ప్రవేట్ జూనియర్ కళాశాలలో కట్టడి చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కాపాడాలని, అలాగే పూర్వపు ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య అవినీతి అక్రమాల పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని పిడిఎస్ యు ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా ఆర్ఐవో వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న మాట్లాడుతూ.. జిల్లాలో కడప నగరం, మైదుకూరు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, బద్వేల్, పోరుమామిళ్ల, పులివెందుల ప్రాంతాల్లోని కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఎంసెట్, ఐఐటి,జేఈఈ,మెయిన్స్,నీట్ పేర్లతో విద్యార్థులు వారి తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థులకు కనీస సౌకర్యాలు అయిన బైపీసీ ప్రాక్టికల్స్ విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యం,మరుగుదొడ్లు, క్రీడమైదానం కల్పించలేదన్నారు. సొంతంగా ప్రైవేట్ వసతి గృహాలు ఏర్పాటు చేసుకొని లక్షలాది రూపాయలు విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రుల నుండి దోపిడి గురి చేస్తున్నారన్నారు. అలాగే పూర్వపు ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య బాధ్యతలు చేపట్టినప్పుడు నుండి అత్యంత అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని నూతనంగా కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కళాశాలల అనుమతులు విషయంలో లక్షలాది రూపాయలు యాజమాన్యాల దగ్గర మామూలు తీసుకొని కనీస వసతులు కల్పించకుండా అనుమతులు ఇష్టానుసారంగా ఇచ్చారన్నారు, అదేవిధంగా కడప నగరం తప్ప ఇతర ప్రాంతాల్లోని ఒకేషనల్ జూనియర్ కళాశాలలో యాజమాన్యాలు నడపడం లేదన్నారు. వారి దగ్గర నుండి ప్రతినెల మామూళ్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. విద్యార్థి యువజన ప్రజాసంఘాలగా అనేక ఫిర్యాదులు కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కళాశాలల వివిధ అంశాలు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పటికీ ఏ ఒక్కటి కూడా విచారణ జరపలేదన్నారు. కావున దయవుంచి పూర్వపు ఆర్ఐఓ వెంకటసుబ్బయ్య అవినీతి అక్రమాలు గుర్తించి విచారణ జరిపి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అలాగే కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కళాశాలలను కట్టడి చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు నగర నాయకులు వసుంధర, కార్తీక్ ,అఖిల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలిసింగ్.

## సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలు మరియు చిన్నపిల్లలపై జరిగే నేరాలపై అవగాహన.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు వాహన తనిఖీలు, రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు ,సమాజంలో ప్రస్తుతం జరిగే నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలపై జరిగే లైంగిక నేరాల నియంత్రణకు పోక్స్ యాక్ట్ గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు,ఈ చట్టం ప్రకారం బాలబాలికలపై ఎలాంటి లైంగిక దాడి, వేధింపులు చేసిన శిక్షార్హులు అవుతారని తెలియచేసారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయి. ఫేక్ లింక్స్, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిల్, బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా వేదికగా వచ్చే మోసపూరిత ఏపీకె ఫైల్ మొదలైన అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అని సూచించారు. మహిళల భద్రత, సురక్షిత జీవనం లక్ష్యంగా “శక్తి” మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు,ఈ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఒక్క క్లిక్‌తో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చు,ఇది 24/7 అందుబాటులో ఉంటుంది. అత్యవసర సమయంలో ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం వెళ్లి, ఆపదలో వున్నవారు రక్షించబడతారు. మహిళలు, యువతులు ఈ యాప్‌ను తమ మొబైల్ ఫోన్‌లలో తప్పనిసరిగా డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రతి మహిళ స్వీయ రక్షణకు శక్తి యాప్‌ను వినియోగించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.



# రాజుగురువాయపల్లె గ్రామంలో ప్రొద్దుతిరుగుడు పంటను పరిశీలించిన జేడీఏ బి.చంద్రా నాయక్ గారు మరియు డాట్ సెంటర్ శాస్త్రవేత్త కె.అంకయ్య కుమార్ గారు.






## ప్రధాన మంత్రి పసల్ బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

## పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి. జేడీఏ చంద్రా నాయక్ గారు

**ముద్దనూరు జూలై 22 పల్లె వెలుగు** ముద్దనూరు మండలంలోని రాజుగురువాయపల్లె గ్రామంలో (నీటి ఎద్దడి) బెట్ట కు గురి అవుతున్న ప్రొద్దుతిరుగుడు పంటను రైతులతో కలసి సంయుక్త వ్యవసాయ సంచాలకులు శ్రీ.బి.చంద్రా నాయక్ గారు మరియు డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ శ్రీ.కె.అంకయ్య కుమార్ గారు మరియు ముద్దనూరు ఎడిఏ శ్రీ.కె.రామ మోహన్ రెడ్డి గారు స్థానిక వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తో కలసి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జేడీఏ గారు గ్రామ రైతులను అడిగి పంట సాగు వివరాలను తెలుసుకున్నారు. గ్రామ రైతులు జెడి ఏ గారితో వివరిస్తూ పంట సాగు చేసి 55 రోజులు అవుతుంది అని ఇప్పటివరకు ఎకరానికి విత్తనాలు,సేద్యాలు ,ఎరువుల ఖర్చు కలిపి 5000/- వేల రూపాయలు వరకు ఖర్చు పెట్టామని తెలిపారు. సకాలంలో వర్షాలు రాక తేమ శాతం లేనందు వలన పంట మొత్తము బెట్టకు గురి అయి, ఎండి పోయి నష్టపోతున్నామని ఉన్నతాధికారులు ఆదుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడిఏ గారు మాట్లాడుతూ తప్పకుండా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం చేస్తామని అన్నారు. అలాగే రైతులు సిపారస్ చేసిన మేరకే ఎరువులు వాడుకోవాలి అన్నారు. రైతులు కిసాన్ డ్రోన్ పరికరము వినియోగంను అందుబాటులో కి తెచ్చుకొని ఖర్చును,సమయాన్ని, రిస్క్ ను తగ్గించుకొని తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేసుకోవచ్చును అన్నారు. పురుగు ఉధృతి లేకుండా తగ్గించుకొనుటకు పక్షి స్థావరాలు ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. ప్రతి రైతు సమగ్ర సస్య రక్షణ పద్ధతులను అవలంభించి పంటలు సాగు చేస్తే మంచి దిగుబడులు సాధిస్తారు అన్నారు .రైతులు వృధా ఖర్చులను తగ్గించుకొని ఆధునిక పద్దతులను అవలంభించి ఎక్కువ దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందాలి అన్నారు. డీలర్ల దగ్గర కొన్న వాటికి తప్పకుండా నగదు బిల్లు తీసుకుని భద్ర పరచు కోవాలి అన్నారు. తదుపరి శాస్త్రవేత్త అంకయ్య కుమార్ గారు మాట్లాడుతూ బెట్ట నివారణ చర్యలను రైతులు పాటించాలి అన్నారు. యూరియా ద్రావణం ను 10 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అన్నారు. లేదా మల్టీ కె ను 5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి అన్నారు. తదుపరి కమ్మవారిపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని జేడీఏ గారు మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ పద్దతులను అవలంభించాలి అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం ను రైతుల ముంగిటకు చేర్చడమే తమ అంతిమ లక్ష్యం అన్నారు. ఖరీఫ్ లో రైతులు సాగు చేసిన పంటలను తప్పకుండా పంట నమోదు చేసుకోవాలి అన్నారు. పంట నమోదు తో అనేక ప్రయోజనాలు పొందవచ్చును అన్నారు. ప్రధాన మంత్రి పసల్ భీమాను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఆర్ యస్ కె సిబ్బంది నిత్యం రైతులతో మమేకమై అందుబాటులో ఉండి సాగులో సలహాలు అందిస్తూ సేవకులుగా పని చేయాలి అని సూచించారు. తదుపరి జెడి ఏ గారి చేతుల మీదుగా పాడి పంటలు మాస పత్రిక పుస్తకాలను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో జెడి ఏ కార్యాలయ ఏవో టెక్నికల్ జి.లక్ష్మణ్ కుమార్ గారు అలాగే రైతు సేవా కేంద్ర సిబ్బంది కె.సందీప్ కుమార్,యమ్.జ్యోతి, శిరీష, పకృతి వ్యవసాయ సిబ్బంది ఆర్.రామ సుధ,రామాంజినమ్మ ఆయా గ్రామాల నాయకులు ఆర్.సురేంద్ర నాథ్ రెడ్డి,చింతా మధు సుధన్ రెడ్డి,ఆర్.రామ చంద్రా రెడ్డి,బి.ప్రసాద రెడ్డి అలాగే కమ్మవారిపల్లె నాయకులు పి.చంద్ర శేఖర్ నాయుడు, పి.రామాంజ నేయులు నాయుడు ,బి.వెంకటేశ్వర రెడ్డి రామసుబ్బారెడ్డి ,బయపురెడ్డిమరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పబ్లిక్ హెల్త్ వర్కర్లకు పుష్ కార్ట్ బిన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణములోని స్థానిక మునిసిపల్ ఆఫీసు నందు పబ్లిక్ హెల్త్ వర్కర్లకు పుష్ కార్ట్ బిన్స్ పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెంచుకొని చెత్తాచెదారం రోడ్డు మీద , కాల్వలలో వేయకుండా డస్ట్ బిన్నులు పంపిణీ చేయడం జరిగిందిని తెలిపారు .మున్సిపల్ సిబ్బంది కూడా చెత్తను ఏ రోజుకు ఆరోజు తీసివేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలియజేశారు . అలాగే మున్సిపల్ కార్మికుల సేవలో మరవరానివని వారు వారి ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందిస్తున్నారని వారి సేవలను అభినందించారు.





# సూపర్ సిక్స్ పథకాల గురించి అడిగితే నాలుక ముందం అని





## అవ మానించడం సీఎం చంద్రబాబు వైఖరికి నిదర్శనం.

## మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా.

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం మూడు నెలల కాలం కావస్తున్నదని, అయితే నాడు ఎన్నికల సందర్భంగా ప్రజల వద్దకు తీసుకువచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అనులు గురించి ఎవ్వరు అడిగినా వారి నాలుకలు ముందం అయ్యాయని వ్యగ్యంగా అవమానకరంగా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించడం ఎంతో దారుణంగా ఉందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం దీబగుంట్ల గ్రామంలో ఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం గోస్పాడు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పిపి జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ అధ్యక్షుడు పీపీ నాగిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రహల్లాదరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, పీపీ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ ఆర్థర్ సైమన్, వైస్ ఎంపీపీ జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పార విచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర శ్రీలంకలా మారిందని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను నాశనం చేశాడని ఆరోపిణలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు రాష్ట్రంలో సంపద సృష్టించాను, ఆర్థిక వ్యవస్థ చాలా బాగుందని చెబుతున్నాడని, అయితే ఆయన ప్రజలు ఇచ్చిన హామీలను, సూపర్ సిక్స్ పథకాలను ఎందుకు అమలు చేయలేదని సూటిగా ప్రశ్నించాడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాడు రాష్ట్రంలో 60వేల మంది మహిళలు, బాలికలు మాయమైపోయారని కేంద్ర ఇంటల్ జెన్సీ రిపోర్ట్ ఇచ్చిందని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేశాడని, అయితే మాయమైపోయిన వారిని ఈ కూటమి ప్రభుత్వం రక్షించి తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. డ్రగ్స్ ఉన్నాయని ఆరోపించి నిరూపించలేక పోయారని, ఇది కేవలం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై ఒక ప్రణాళిక పరంగా విమర్శలు, ఆరోపణలు, బురదజల్లే కార్యక్రమాన్ని కూటమి నేతలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని పేర్కొన్నారు. కూటమి నేతల మోసాలను ప్రజలకు తెలియజేసేందుకు బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో చంద్రబాబు మోసాలను ఎండగట్టాలని ప్రజలకు నిజాలు తెలియజేయాలని వైఎస్సార్సీపీ నాయకులను, కార్యకర్తలను కోరారు. మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎంగా చూసేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎర్ర సూరీడు కామ్రేడ్ అచ్యుతానందన్

## కామ్రేడ్ అచ్యుతానందన్ మృతికి సంతాపం తెలిపి నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు

## కామ్రేడ్ అచ్యుతానందన్ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**మైలవరం జులై 22 పల్లె వెలుగు** మైలవరం మండలం వేపరాల లో సిపిఎం ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వి ఎస్ అచ్యుతానందన్ మరణించడం పట్ల సంతాపాన్ని తెలిపి ఆయన చిత్రపటానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేపరాల గ్రామంలో అచ్యుతానందన్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరణాల.శివ నారాయణ మాట్లాడుతూ ఎర్ర సూరీడు ఎందరో రాజకీయ నాయకులు కు స్ఫూర్తి ప్రదాత,ఆదర్శ నేత కరుడుగట్టిన కేమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ అచ్యుతానంద అన్నారు.కామ్రేడ్ అచ్యుతానందన్ ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడిగా అనేక పోరాటాల్లో కీలకమైన వ్యక్తిగా వ్యవహరించారు 17 సంవత్సరాలకే కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడిగా చేరారు కామ్రేడ్ కృష్ణ పిల్లే నాయకత్వంలో భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. కార్మికులు ,వ్యవసాయ కార్మికుల పోరాటాలకు ప్రత్యక్ష నాయకత్వం వహించారు కేరళలో కమ్యూనిస్టు పార్టీని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర నిర్వహించారు 1956లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఎన్నుకోబడ్డారు 1964 సిపిఐ(య%ూ%)ఏర్పాటులో 32 మంది లో అచ్యుతానందన్ ఒకరు 1980 నుండి 1991 వరకు కేరళ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు 1964 లో కేంద్ర కమిటీ లోకి 1985లో పోల్యుట్ బ్యూరో సభ్యుడిగా ఎన్నుకోబడ్డారు 2022 వరకు కేంద్ర కమిటీలో కొనసాగారు కేరళ అసెంబ్లీకి 7 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు రెండు పర్యాయాలు ప్రతిపక్ష నేతగా 2006 నుండి 2011 వరకు కేరళ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగాను సేవలందించారు ముఖ్యమంత్రిగా ఆయన పాలనలో ప్రజల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టారు 8 దశాబ్దాల కమ్యూనిస్టు ఉద్యమంలో వి ఎస్ అచ్యుతానందన్ కేరళ రాష్ట్రానికి ఉద్యమానికి కీలకమైన నాయకుడిగా ఉన్నారు




ప్రజల్లో మంచి పేరున్న నాయకుడిగా సామాజిక న్యాయం పట్ల కట్టుబడిన వాడిగా కేరళ రాజకీయాల్లో మంచి గుర్తింపు పొందినవారు ,అన్నారు ఆయన మృతి పార్టీకి ఉద్యమానికి ప్రజలకు తీరని నష్టమని అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు జెండా భుజానేసుకొని ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో %ఛ్ఖీ×% జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్,మైలవరం సిపిఎం పార్టీ నాయకులు కొండయ్య,సంజీవ రాయుడు,పల్లా. లక్ష్మి నారాయణ,దాసు, నారాయణ,సూరి,చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ జీతాలు పెంచిన ప్రభుత్వం.

### ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి.



**ఆదోని పల్లె వెలుగు జులై 22** ఎన్నో దశాబ్దాల నుంచి జీతాలు పెరగక ఎదురుచూస్తున్న మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఇంజనీరింగ్ వర్కర్ల జీతాలు కూటమి ప్రభుత్వం వచ్చాక పెంచడం జరిగిందని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి అన్నారు. ఈరోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంపస్ లో ఆదోని మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ సెక్షన్ లో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఎమ్మెల్యే కలిసి స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆదోనిలో 100 మంది, రాష్ట్ర వ్యాప్తంగా 13000 మంది ఈ విభాగంలో పనిచేస్తున్నారని ఎన్నో సంవత్సరాల నుంచి పనిచేస్తున్నప్పటికీ పనికి తగ్గ వేతనం అందకపోవడంతో గతంలో సమ్మె చేసినపుడు వారికి అండగా ఉంటూ వారు ఇచ్చిన వినతి పత్రాలను, వారి కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు, స్పందించిన కూటమి ప్రభుత్వం వారి కష్టాలను అర్థం చేసుకొని ఈరోజు గ్రేడ్ 1, గ్రేడ్ 2,గ్రేడ్ 3 విభాగాల వారికి జీతం పెంచడంతో ఉద్యోగస్తులందరూ పండగ చేసుకుంటున్నారని గత ప్రభుత్వాలతో పోలిస్తే ఇది మంచి ప్రభుత్వమని అన్ని వర్గాల ప్రజల కష్టాలను అర్థం చేసుకొని వారి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తున్నామని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసిన డా. జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు జూలై 22 పల్లె వెలుగు** కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రజలకు అత్యంత అవసరమైన అభివృద్ధి పనులను మన కూటమి ప్రభుత్వంలో త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని వారికి విజ్ఞప్తి చేశారు

1) ప్రొద్దుటూరు ప్రజలకు అత్యంత అవసరమైన కూరగాయల మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు 2) తాగునీటి సరఫరా కోసం 52 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన తాగునీటి సరఫరా పైపులన్నీ కూడా పూర్తిగా శిధిలావస్థకు చేరుకున్న పరిస్థితులలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పైపులైన్ల నిర్మాణ పనులు చేపట్టడం ద్వారా ప్రజలందరికీ మంచినీటిని అందించే అవకాశం ఉందని విన్నవించారు. 3) డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేక చిన్నపాటి వర్షం పడిన మురికి నీరంతా రోడ్లపైకి వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో వీటికోసం మరో దాదాపు రూ.163 కోట్ల రూపాయల వ్యయంతో. 8.87 కిలోమీటర్ల పొడవైపు సిమెంట్ కాంక్రీట్ డ్రైన్లు, 24 ఎంఎల్డీ సామర్థ్యంతో మురుగునీటి పారిశుద్ధ్య కేంద్రం కూడా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను తెలిపారు 4) ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని ఐదు ప్రధాన కాలువల నుంచి ప్రవహిస్తున్న మురికి నీరు ప్రొద్దుటూరు మండల పరిధిలోని గ్రామాలలో పంట పొలాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి.. ఈ పరిస్థితిని సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా పరిష్కరించవచ్చు.. 5.)ప్రొద్దుటూరు నుంచి రాయలసీమ ధర్మల్ విద్యుత్ కేంద్రం (ఆర్టీపీపీ) కానీ, స్టీల్ ప్లాంట్ కానీ, కొత్తగా నిర్మించిన హౌసింగ్ కాలనీ వీటినన్నింటిని కూడా వేగంగా చేరుకోవడం కోసం పెన్నానదిపై హైలెవల్ వంతెన నిర్మాణం కోసం రూ.53 కోట్లతో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు



# ఆదోని నియోజకవర్గం లో ఎరువుల కొరత లేకుండా చేస్తాను

### ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి.



**ఆదోని పల్లె వెలుగు జూలై 22** యూరియా కొరత ఉందని ప్రజలు ఎవరు అధైర్య పడకుండా ఉండాలని ప్రతి రైతుకు అవసరమైనంత యూరియాను సప్లై చేయించే బాధ్యత నేను తీసుకుంటామని ఎమ్మెల్యే పార్థసారథి హామీ ఇచ్చారు. ఈరోజు పట్టణంలోని మార్కెట్ యార్డులో గల కెడిసిఎంఎస్ కేంద్రం నందు రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవరు తమకు యూరియా దొరకట్లేదని కొంచెం సంయమనం పాటిస్తే ప్రతి రైతుకు అందేలాగా చూస్తానని హామీ ఇచ్చారు, అలాగే రైతుల యూరియాను తక్కువ మోతాదులో వాడాలని వ్యవసాయ పరిశోధకులు చెబుతున్న మాటలను గుర్తుపెట్టుకోవాలని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క యూరియా బ్యాగు పైనే దాదాపు 2000 రూపాయలు సబ్సిడీ ఇస్తోందన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని వాటితో పాటు అన్ని రసాయన ఎరువులపై సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. ఆదోని లో ఏ రైతు ఏ ఒక్కరికి బస్తాపై ఉన్న ధరను మించి ఒక్క పైసా కూడా ఎక్కువ ఇవ్వద్దని అలాగే బయట ఫర్టిలైజర్ షాపులలో యూరియా కొనడానికి వేరే మందు షాక్కుగా చూపి కొనమంటే అలాంటి వారి విషయాలను అధికారులకు గానీ తనకు గాని ఫిర్యాదు చేస్తే ఎరువు దుకాణాల పైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# రాష్ట్ర మహిళ చైర్ పర్సన్ రాయపాటి శైలజ...





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రసూతి విభాగాన్ని సందర్శించారు.మంచి వైద్య సౌకర్యాలు మరియు వసతులు రోగులకు అందుతున్నాయని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మహిళా కమిషన్ చైర్ పర్సన్ ప్రసూతి భాగాన్ని సందర్శించి అక్కడ ఉన్న పేషంట్లతో మాట్లాడి మీకు వైద్యము వసతులు సరిగా ఉన్నాయా అని విచారించారు.వారు సక్రమంగా వైద్యం మరియు వసతులు ఉన్నాయని తెలియజేశారు.అక్కడే ఉన్న మెడికల్ పీజీ, హౌస్ సర్జన్ విద్యార్థులను కూడా విచారించారు వారు కూడా సౌకర్యాలు మాకు అనుకూలంగా ఉన్నాయని ఎటువంటి సమస్యలు లేవని తెలియజేశారు. చైర్ పర్సన్ అక్కడ ఉన్న 19 సంవత్సరాల అమ్మాయి డెలివరీ కి రావడానికి విచారించారు, త్వరగా వివాహమైనందున గర్భం ధరించినారు అని డాక్టర్ తెలిపారు. ఇంకొకరు బెడ్ పైన ఉన్న మహిళ గురించి విచారించారు ఆవిడ డెంగ్యూ వ్యాధితో కూడా బాధపడుతున్నందున వైద్యం చేస్తున్నామని డాక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు చైర్మన్ కు వివరిస్తూ తెలంగాణ రాష్ట్రం పక్కనే ఉండడం వలన తెలంగాణ రాష్ట్రం నుండి దాదాపు 40 శాతం వైద్యం కోసం జిజిహెచ్ కు వస్తారని తెలియజేశారు. పట్టణంలోని అన్ని ప్రైవేట్ వైద్యశాలలు డెలివరీ క్రిటికల్ కేసులను జిజిహెచ్ కు మాత్రమే పంపిస్తారని అందువలన ఆ సమయంలో మేము కూడా తప్పని పరిస్థితులలో సిజేరియన్ ద్వారా ప్రసవం చేయించుతామని తెలియజేశారు. ఈ విధమైన కేసులు దాదాపు 40 శాతం దాకా ఉంటాయని వివరించారు చైర్ పర్సన్ మోటాలిటీ రేటు ఏ విధంగా ఉన్నది అని కూడా విచారించారు.అనంతరం లేబర్ రూములను సందర్శించి అక్కడున్న వారితో అందుతున్న వైద్య సదుపాయాల గురించి ఆరా తీశారు. ఆస్పత్రిలోని రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలని అలాగే డాక్టర్లు పారిశుద్ధ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లుకు సూచించారు. ఈ పర్యటనలో డాక్టర్ వెంకటనారాయణ, డాక్టర్ శివ బాలాజీ, ఐసిడిఎస్ పిడి నిర్మల ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల 'సర్దుబాటు' వివాదం

## 404 విద్యార్థులకు గాను 3 ఉపాధ్యాయులు అందులో ఒకరిని డిప్యూటేషన్ పై తీసుకెళ్తే ఎలా

## మండల విద్యాశాఖ అధికారులను నిలదీసిన విద్యార్థి తల్లిదండ్రులు

**హొళగుంద. పల్లె వెలుగు జులై 22** మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు కొరకు మండలంలోని గజ్జహల్లి గ్రామంలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారులు సుధారాణి, కబీర్ సాబ్, ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుని డిప్టేషన్ పై మరొక గ్రామానికి తీసుకెళ్లాలని పాఠశాలకు వచ్చారు. కాగా ఆ పాఠశాలలో 404 విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి దాదాపుగా 13 మంది ఉపాధ్యాయులు చదువు నేర్పించాల్సి ఉంది. కాగా ఈ పాఠశాలలో ఒక ప్రధాన ఉపాధ్యాయురాలు,3 ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఆ ముగ్గురిలోనూ ఒకరిని డిప్టేషన్ పై తీసుకెళ్తే మా పిల్లల పరిస్థితి ఏంటి అని ఎంఈఓ లను విద్యార్థి తల్లిదండ్రులు గ్రామస్తులు నిలదీశారు. ఇప్పటికే గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉంది అలాంటి చోటు నుంచి ఉపాధ్యాయుని తీసుకెళ్లడం సబబు కాదని విద్యార్థి తల్లిదండ్రులు వాపోయారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చి అదనపుగా ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామస్తులు ఎంఈఓ లను కోరారు





# ఎరువులను ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలి:

## వ్యవసాయ సహాయకులు: విజయ శేఖర్:

**శిరివెళ్ళ : పల్లె వెలుగు.** స్థానిక మండల పరిధిలోని జినేపల్లె మరియు వనికెందిన్నె గ్రామాల నందు మంగళవారం 22వ తేదీన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయకులు విజయ శేఖర్ పాల్గొన్నారు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పంట సాగుచేసిన ప్రతి ఒక్క రైతు పంట బీమా చేపించు కోవాల్సిందిగా తెలియజేశారు. మినుము రూ190, మొక్కజొన్న రూ 660,వరి రూ800 ప్రీమియం చెల్లించవలసిందిగా తెలియజేశారు. అలాగే మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం నందు శిరివెళ్ళ మండల పరిధిలోని ఎరువుల పురుగుమందుల దుకాణ దారులందరికీ సమావేశం నిర్వహించారు. ఎరువులను ఎమ్మార్పీ ధర కి మాత్రమే అమ్మాలని అధిక ధరలకు విక్రయించినచో తగిన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



# 23న బోయలకుంట్ల జినేపల్లె గ్రామాలలో బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ.

**శిరివెళ్ళ: పల్లె వెలుగు–** మండల పరిధిలోని జీనేపల్లె, బోయల కుంట్ల గ్రామంలో ఈనెల 23వ తేదీన బుధవారం బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. బోయలకుట్ల గ్రామంలో సాయంత్రం 4:00గంటలకు, జీనేపల్లే గ్రామంలో సాయంత్రం 6:00 గంటలకు బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి (నాని)ఈ కార్యక్రమానికి రావడం జరుగుతుంది కావునా ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ దగడ మహేశ్వరి రాజారెడ్డి, గ్రామ నాయకుడు కైపా రఘునాథ్ రెడ్డి,ఎంపిటిసి చీమల అనూష మండల (ఉపాధ్యక్షురాలు) రమేష్ (వైసిపి సోషల్ మీడియా కన్వీనర్), బోయలకుంట్ల గ్రామ సర్పంచ్ జింకల నాగన్న కోరారు. జై జగన్ జై గంగుల.



# ఓ అధికారులారా ప్రైవేట్ స్కూళ్ల పైన ఒక్కసారి చూడండి

## ఎన్ని విద్యార్థి యూనియన్ సంఘాలు ఉన్నా శూన్యమే అంటున్న విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని భాష్యం స్కూల్ గుర్తింపు రద్దు చేయాలనీ ధర్నా

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 22** విద్యాహక్కు చట్టం ప్రకారం ఉచిత విద్యకు ఎన్నికైన విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యి రెండు నెలలు కావస్తున్న విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వకుండా వేధిస్తున్న భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ పై కేసులు నమోదు చేసి ఆ స్కూల్ గుర్తింపు ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మిగనూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆర్టీఈ ప్రైవేట్ స్కూల్స్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది, సామాజిక ఉద్యమ కార్యకర్త అడ్డాకుల తిమ్మప్ప మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం %=జు% కింద ఎంపిక ఐన విద్యార్థులను వివక్ష కు గురిచేస్తూ స్కూల్ నిర్ణయించిన అన్ని ఫీజులు చెల్లిస్తేనే మీ పిల్లలకు పుస్తకాలు ఇస్తామని లేకపోతే మీ పిల్లలకు టి.సి ఇచ్చి పంపుతామని విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ పై కేసులు నమోదు చేసి స్కూల్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మా స్కూల్ లో ఆర్టీఈ ని అమలు చేయమని మీరు ఎవరికి చెప్పు కుంటారో చెప్పుకోండి ఏ అధికారి నన్ను ఏమీ చేయలేరు అని విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగా




వేధిస్తుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత విద్యా సంవత్సరం కూడా ఆ ప్రిన్సిపాల్ వ్యవహార శైలి ఇలాగే ఉంటే పోయిన తహసిల్దార్ శేషిరెడ్డి దృష్టి కి తీసుకుని వస్తె ఆయన ప్రైవేటు స్కూల్స్, పేరెంట్స్ అసోసియేషన్ తో కలిసి సమావేశం ఏర్పాటు చేసి పద్ధతి మార్చుకోవాలని గట్టిగా హెచ్చరించారని అయినప్పటికీ భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ లో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. ప్రిన్సిపాల్ వ్యవహార శైలి తో విసిగిపోయిన కొంత మంది తల్లితండ్రులు ఆ అవమానాలు భరించలేక స్కూల్ ను మానిపించడం జరిగింది.అధికారుల ఆదేశాలు నేను పాటించను అంటూ ఉచిత విద్యకు ఎన్నికైన విద్యార్థులను చదువుకు దూరం చేసి కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మా స్కూల్ సమయం వరకు విద్యా హక్కు చట్టం ద్వారా వచ్చిన విద్యార్థులకు చదువు చెప్పాలంటే అదనపు ఫీజులు చెల్లించాల్సిందే అంటూ విద్యార్థులను ఇళ్లకు పంపిస్తున్న భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను వేధిస్తున్న స్కూల్ ప్రిన్సిపాల్ పై విచారణ చేసి స్కూల్ గుర్తింపును వెంటనే రద్దు చేసి ఉచిత విద్యకు ఎన్నికైన విద్యార్థులకు విద్యను అందించాలని లేని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గుర్తింపు రద్దు అయ్యేంత వరకు ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఈ ప్రైవేట్ స్కూల్స్ పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు చిన్న ఉసేని,పురుషోత్తం, రవి,ఖడ్గ,రాజు, సుజీత్, జనార్ధన్, జయరాం,మోషే, వీరయ్య, నరేష్,శాంతి రాజు పాల్గొన్నారు.

## 23న మాజీ ఎమ్మెల్యే గంగుల ( నాని)- జీనేపల్లెకు రాక. వైయస్సార్ యువ.నాయకులు కైపా రఘునాథ్ రెడ్డి.



**శిరివెళ్ళ** :-మండల పరిధిలోని జీనేపల్లెకు ఈనెల 23వ తేదీన బుధవారం సాయంత్రం 6 గంటలకు మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి వస్తున్నట్లు గ్రామ నాయకులు కైఫా రఘునాథరెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలనికి గంగుల బిజేంద్రారెడ్డి చేరుకుంటారని అక్కడ పార్టీ శ్రేణులతో సమావేశం కానున్నట్లు తెలిపారు. కావునా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అభిమాను లు సకాలంలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వైసిపి నాయకులు కైప రఘునాథరెడ్డి కోరారు

## ముగతి సర్పంచ్ ను పరామర్శించిన టిడిపి నేతలు



**నందవరం పల్లె వెలుగు జూలై 22** నందవరం మండలం, ముగతి గ్రామ సర్పంచ్ విరుపాక్షి రెడ్డి సతీమణి గత వారం రోజుల క్రితం మరణించిన విషయం అందరికి తెలిసిందే. మంగళవారం నందవరం మండలం టిడిపి నాయకులు, ఎమ్మిగనూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కె .పార్థసారథి రెడ్డి, ముగతి గ్రామ టిడిపి నాయకులు వీరారెడ్డి, ఎమ్మిగనూరు టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, సోమల గూడూరు కమలనాభరెడ్డి లు ముగతి గ్రామానికి వెళ్లి సర్పంచ్ విరుపాక్షి రెడ్డిని పరామర్శించారు. భార్య మరణానికి గల కారణాలను తెలుసుకొన్నారు. మనోధైర్యంగా ఉంటూ ప్రజా సేవలో... భాగస్వాములు కావాలని సూచించారు. గొల్ల ఆనందమ్మ మృతి పట్ల టిడిపి నాయకులు విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేసింది,కానీ గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నాం :మంత్రి పొంగులేటి






**భూపాలపల్లి జూలై 22 పల్లె వెలుగు ప్రతినిధి:** ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేశామని అయినా క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రచారం రావడం లేదని, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారులదేనని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి.మల్సూర్ లతో కలిసి అన్ని జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేసింది, కానీ గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ సరిగ్గా ప్రచారం రావడం లేదని, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గ్లోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రజల కళ్లకు గంతలు కడుతూ గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో డిపిఆర్వోలు ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. మంచిగా పని చేసిన అధికారులను అభినందిస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత సమాచార శాఖల అధికారులపై ఉందని తెలిపారు. ప్రధాన కార్యాలయ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో డిపిఆర్వో లకు ఆదేశాలు ఇస్తూ సమన్వయం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి అధికారులు ఆర్జేడీ జగన్, అన్ని జిల్లాల డిపిఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 22** రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా నందవరం మండలంలోని మిట్ట సోమాపురం నాగల దిన్నె గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%గ33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+వీ% శ్రీనివాస రెడ్డి,మరియు %ూవీ% లింగన్న, %ఖీు% నాగేష్,గిడ్డయ్య, %ఖ% కిరణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు.



## నిరుద్యోగ యువత అన్ని రకాల పుస్తకాలు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలి.

**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 22( పల్లె వెలుగు న్యూస్).** ములుగు జిల్లాలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా. రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. నిరుద్యోగ యువతీ యువకులు జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహద పడతాయని, గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్ మహేందర్ జీల తో కలిసి జిల్లా కేంద్రంలో 25 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం ను, లైబ్రరీ బిల్డింగ్ లోపల 16.50 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, కొత్త గా నిర్మించిన టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ ఎంత ముఖ్యమో జ్ఞానం పెంపొందించుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి చేరుకొని పుస్తక పఠన చేసుకునే అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు విద్యాలయాలు, లైబ్రరీలు ఎంతగానో దోహదపడతాయని, జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆరుబయట పుస్తక పఠనం చేయడానికి 10 లక్షల రూపాయలతో పలు రకాల చెట్లను పెంచడం, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టుట జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని రోడ్లను విస్తరణ పరచడానికి చర్యలు తీసుకోవడంతో పాటు కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్ ఆధునికరణ పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని తెలిపారు. గ్రంథాలయాలలో పుస్తక పఠన చేసి ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరు ఏదైనా ఒక రూపంలో

సహకరించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చెయ్యాలని, పోటీ పరీక్షల సమయంలో మధ్యాహ్న భోజనం అందించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు నైపుణ్యం పెంపొందించుకోవడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నదని, ఇప్పటికే ఒక ఐటీ రంగం ములుగులో ఏర్పాటు కాగా మరో రెండు ఐటి రంగాలను ఏర్పాటు చేయడానికి నాలుగు కోట్ల రూపాయలతో భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలు పర్యాటకులు తెలిసే విధంగా జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి పొందుపరిస్తామని, ములుగును ప్రేమిస్తున్నా అనే నినాదాన్ని వెలుగులోకి తేవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన హంగులతో ఏర్పాటు చేయనున్న నూతన బస్టాండ్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న రియాజ్ మాట్లాడుతూ పుస్తక పఠన ద్వారానే ప్రతి ఒక్కరికి అన్ని విషయాలు తెలుస్తాయని, ములుగు జిల్లా అటవీ ప్రాంతం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి మంత్రి సీతక్క తీసుకున్న చర్యలు ఎంతో గొప్పవని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ములుగు జిల్లా నేడు ఇంత అభివృద్ధి చెందడానికి విద్యనే కారణమని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రం లో డి సి సి బ్యాంకు ములుగు బ్రాంచి నూతన ప్రాంగణ ప్రవేశం ను తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రాం రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.అలివేలు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డి సి ఓ సర్దార్ సింగ్, డీసీసీబ్యాంక్ మేనేజర్ ఇంజపెల్లి తిరుపతి, తహసిల్దార్ విజయ భాస్కర్, డీసీసీబ్యాంక్ పాలక వర్గ సభ్యులు మాడుగుల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కక్కిరాల హరిప్రసాద్, దొంగల రమేష్,

కొండ నరేందర్, లోకల్ పాక్స్ చైర్మన్స్
బొక్క సత్తి రెడ్డి,కాసర్ల కుమార స్వామి,
పన్నాల ఎల్లారెడ్డి, డీసీసీబ్యాంక్ ఆఫీసర్స్
బ్యాంక్ సీఈఓ ఎండి. వజీర్ సుల్తాన్,

డీజీఎం జంపాల అశోక్, ఏజీఎం /నోడల్ ఆఫీసర్ గంప స్రవంతి, బ్రాంచ్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ,వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్ , గ్రంథ పాలకులు బి సమ్మక్క, మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తో పాటు ప్రజా ప్రతినిధులు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 24న భద్రాచలంలో భద్రగిరి ప్రదక్షిణలో పాల్గొనండి

## రామదాసు భక్త మండలి తిరుపతి రామదాసు శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగును



**భూపాలపల్లి జూలై 22 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో రామదాసు తిరుపతి మాట్లాడుతూ రామభక్తులు ఈ నెల జులై 24న భద్రాచల దేవస్థానంలో శ్రీరామచంద్రుని జన్మ నక్షత్రాన్ని (పునర్వసు) పురస్కరించుకొని గురువారం ఉదయం 6గంటలకు భద్రాచల దేవస్థానం ఆధ్వర్యంలో భద్రగిరి ప్రదక్షణ ఉంటుందని రామదాసు భక్త మండలి వ్యవస్థాపకులు తిరుపతి రామదాసు తెలిపారు. ఈ దైవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కావాలన్నారు. రామ నామం అజెయమైందని శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. రామ నామాన్ని మించిన నామం మరొకటి లేదన్నారు.

## నంద్యాల జిల్లాలో యువకుడిపై పెద్దపులి దాడి

కొత్తపల్లి మండలం సదరం పెంట చెంచు గూడెంకు చెందిన పులిచెర్ల అంకన్నపై పులి దాడి

నల్లమల అటవీ సమీపంలోని వరి పొలానికి వెళ్లిన యువకుడిపై పంజా విసిరిన పులి

నంద్యాల జిల్లా ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలో యువకుడిపై పెద్దపులి దాడి చేసింది. కొత్తపల్లి మండలం సదరం పెంట చెంచు గూడెంకు చెందిన పులిచెర్ల అంకన్న నల్లమల అటవీ సమీపంలోని తన వరి పొలానికి వెళ్లాడు. అక్కడే పొదల్లో ఉన్న పెద్దపులి... అతడిపై ఒక్కసారిగా దాడి చేసింది. వెంటనే అప్రమత్తమైన యువకుడు దాని నుంచి తప్పించుకుని ఇంటికి చేరుకున్నాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అంకన్నను చికిత్స కోసం ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. యువకుడిపై పెద్దపులి దాడితో నల్లమల సమీపాన నివసిస్తున్న గిరిజనులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శి గారికి గ్రామ సమస్యల గురించి వినతి పత్రం



**కల్వకుర్తి జూలై 22 పల్లె వెలుగు దినపత్రిక** కల్వకుర్తి నియోజకవర్గంలోని తాండ్ర గ్రామంలో కాలనీ లో డ్రైనేజ్ సమస్య విపరీతంగా వాటర్ నిల్వ అవుతుంది. కాలనీ లో సి సి రోడ్డు కావాలి అని. మెన్ రోడ్డు మధ్య మార్గంలో గుంతలు ఎక్కువగా అయినవి. ఆ గుంతలను సరి చేయగలరు అని కోరారు. గ్రామం లో ఉన్న %ౌఆజ% డాక్టర్ సరైన సమయంలో లేక చికిత్స కోసం ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు ఆ దవాఖానా కు సరైన సదుపాయాలు కల్పించాలి. ఇంటి పక్కల పిచ్చి ముక్కలు ఎక్కువ గా అయి దోమలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈరి సమస్యలు గ్రామ పంచాయితీ కార్యదర్శి గారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి %ఆ% అసెంబ్లీ ఇంచార్జీ గారు ఎల్లి అంజనేయులు గారు, మరియు ఆ గ్రామ %దీశ్రా% మాజీ వార్డ్ మెంబర్ ఎల్లి మల్లేష్ తడకు పరమేష్ ప్రసాద్ మల్లేష్ తడకు శేఖర్ గోరటి అంజి గోరటి వెంకట్ కృష్ణ దాసరి చంటి కూన శివ తదితరులు పాల్గొన్నారు.

## హైటెన్షన్ వైర్ల బాధిత రైతులకు నష్ట పరిహారం పెంచాలి

## సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి



**కడ్తాల్ జూలై 22 (పల్లె వెలుగు దినపత్రిక)** రైతుల పొలాల గుండా విద్యుత్ స్తంభాలు,తీగలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(%చౌ% రెడ్డి) అన్నారు. కడ్తాల్ మండలం, పలు గ్రామాల మీదుగా 765%ఖ% బీఓర్ - మహేశ్వరం నూతన విద్యుత్ లైన్ ఏర్పాటుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. హై టెన్షన్ విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం పెంచాలని మంగళవారం రైతులతో కలిసి కందుకూరు రెవిన్యూ డివిజనల్ అధికారికి ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పొలాల్లో విద్యుత్ టవర్లు, లైన్లు ఏర్పాటు చేస్తున్నందుకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందజేయాలని కోరారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో వ్యవసాయ భూముల వినియోగాన్ని ప్రభావితం చేస్తుందని, పంట ఉత్పత్తిపై కూడా ప్రభావం చూపుతుందని అన్నారు.కడ్తాల్ గ్రామం శరవేగంగా అభివృద్ధి చెందుతుండడంతో బహిరంగ మార్కెట్ ధర గజానికి 20 నుంచి 25 వేలు పలుకుతుందని అన్నారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటుతో రైతులు తమ పొలాలను వ్యవసాయానికి వినియోగించుకోకపోగా, క్రయవిక్రయాలకు కూడా వీలు లేకుండా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై టెన్షన్ స్తంభాలు మరియు విద్యుత్ తీగల ఏర్పాటుతో నష్టపోతున్న రైతులకు పరిహారం బహిరంగ మార్కెట్ ధరను అనుసరించి అందించాలని లేనియెడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ అన్మాస్పల్లి ఉపసర్పంచ్ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యశాలలో పాల్గొన్న శ్రీరాములు అందెల



**కందుకూర్ జూలై 22 పల్లె వెలుగు దినపత్రిక** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల్ బీజేపీ అధ్యక్షుడు నిమ్మ అంజి రెడ్డి గారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించినటువంటి కార్యశాలలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బీజేపీ కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు గారు హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల మాజీ ప్రజా ప్రతినిధులకు, మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి గారు, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ లక్ష్మణ్ బీజేపీ మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారు

**నాగర్ కర్నూల్ జూలై 22 (పల్లె వెలుగు దినపత్రిక ):**పెద్దకొత్తపల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలిని ఆరోజు మీరే కదా అధికారం వచ్చిన వెంటనే 100 రోజులలో 6 హామీలను అమలు చేస్తాం అన్నారు, కానీ ఇప్పుడు మా ప్రభుత్వం వచ్చి 16 నెలలు అయ్యింది,అని మాయ మాటలు చెబుతూ పబ్బం గడుపుతున్నారు గతం లో నేను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి %ఙవీ=ీ,నాఙ%, కళ్యాణ లక్ష్మి చెక్ లు పార్టీ లకు అతీతంగా అందరికీ అందించాం కానీ ఇప్పుడు మీ పార్టీ ఏది మీ ఊరి నాయకుడిని తీసుకురండి అని చెపుతున్నారు అంటే వారి ప్రజా శ్రేయస్సు కోసం వారు ఇచ్చే విలువ ఏంటో తెలుస్తుంది ఏం చేశారు %ఙ=% పెద్దకొత్తపల్లి కి అని మాట్లాడే వారికి పెద్దకొత్తపల్లి మండలం అభివృద్ధి %వీ=% భవనం ,మారేడుదిన్నే దగ్గర చెక్ డామ్,జూనియర్ కళాశాల,%చీఎ 167 ఖ% కేసీఆర్ గారి హయాం లోనే ..బి ఈ సమావేశం లో వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుబి




## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**భూపాలపల్లి జూలై 22 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని ఘనపు సముద్రం సరస్సు కట్టపై ఉన్న హనుమాన్ దేవాలయం సమీపంలో చెట్ల పొదలలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన సోమవారం జరిగింది. ఎస్సై రేఖ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మండల కేంద్రానికి చెందిన ఇద్దరు మత్స్యకారులు చేపల వేట కోసం ఘనపసముద్రంలోకి వెళ్తున్న క్రమంలో సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల 5.5 ఎత్తుతో ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం వారికి కనిపించిందని సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న గణపురం పోలీసులు చుట్టుపక్కల మృతదేహానికి సంబంధించిన ఆనవాళ్ళ కోసం వెతకడం జరిగింది. గణపురం గ్రామపంచాయితీ సిబ్బందితో ఫిర్యాదు తీసుకొని సోమవారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి మృతదేహం బాగా కుళ్లిపోయి ఉన్నందున పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించడానికి అవకాశం లేనందున మంగళవారం ఉదయం భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారులను మృతదేహం లభ్యమైన ప్రదేశమునకు పిలిపించి పోస్టుమార్టం నిర్వహించారని ఎస్సై రేఖ అశోక్ తెలిపారు.

## బ్లాక్మెయిల్ కు పాల్పడుతున్న రిపోర్టర్ అని చెప్పుకుని తిరుగుతున్నా వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్, ఎస్పీ లకు ఫిర్యాదు చేసిన కాకతీయ ప్రెస్ క్లబ్ భూపాలపల్లి జర్నలిస్టులు



**భూపాలపల్లి జూలై 22 పల్లె వెలుగు ప్రతినిధి:** యూట్యూబ్ ఛానల్ పేరుతో ప్రజలను ,అధికారులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతూ...జర్నలిజం వృత్తికే విలువ లేకుండా చేస్తున్న రిపోర్టర్ అని చెప్పుకుని తిరిగే వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి కాకతీయ క్లబ్ జర్నలిస్టులు కోరారు. మంగళవారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ను వేరు వేరుగా కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లా కేంద్రంలో నివాసము ఉంటూ యూట్యూబ్ ఛానల్, పత్రిక పేరుతో ఇష్టారాజ్యంగా చలామణి అవుతు మరో పత్రికలో (న్యూస్ భూమ్) అక్రిడేషన్ కార్డు పొంది (కార్డు నం జెవిన్ బీడీ 03) పని చేస్తున్నట్లు ఫిర్యాదులు చేశారు.తాను నడిపిస్తున్న యూట్యూబ్ చానెల్ కు అనుమతులు, హక్కులు లేవని ఫిర్యాదులో తెలిపారు. సమాజంలో తాను జర్నలిస్టునని చెబుతూ బ్లాక్మెయిల్ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు.నరదు నకిలీ విలేకరి పైన పెద్దపెల్లి, భూపాలపల్లి, హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదుతో పాటు భూపాలపల్లిలో రౌడీషీట్ కేసు ఉందని తెలిపారు. ప్రజలను అధికారులను బెదిరింపులకు పాల్పడుతూ జర్నలిస్టుగా చెలామని అవుతున్న నకిలీ విలేకరిఅక్రిడేషన్ కార్డును రద్దు చేయాలని, ఆయనపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాకతీయ ప్రెస్ క్లబ్ కు చెందిన 80 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.



## చిట్యాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ కుమారుడైన బండి కిరణ్ గౌడ్ అంతిమ యాత్రలో భారీ ఎత్తున పాల్గొన్న ప్రజలు, కాంగ్రెస్ నాయకులు



**మొగుళ్ళపల్లి పల్లె వెలుగు ప్రతినిధి జూలై 22** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం ఆకినపల్లి గ్రామానికి చెందిన చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ పెద్ద కుమారుడు బండి కిరణ్ గౌడ్ హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. ఈ క్రమంలో వారం రోజుల క్రితం తాను నివాసం ఉంటున్న 3వ అంతస్తు నుండి తాగునీటి కోసం క్రిందకు వచ్చి..వాటర్ క్యాన్ తో మెట్లు ఎక్కుతుండగా మెట్లు జారి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలు పాలు కావడంతో అపస్మారక స్థితిలో ఉన్న బండి కిరణ్ గౌడ్ ను హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ..మంగళవారం ఉదయం చనిపోయాడు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామమైన ఆకినపల్లి గ్రామానికి తీసుకురాగా...భూపాలపల్లి నియోజకవర్గం లోని ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆయన అంతిమయాత్రలో పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్ గౌడ్, పోలినేని లింగారావు, తక్కళ్లపల్లి రాజు, మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న, జిల్లా నాయకులు కేతిపల్లి తిరుపతిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, మొగుళ్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, మాజీ జెడ్పీటీసి జోరుక సదయ్య, జర్నలిస్టు చెక్క శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు పోలినేని రాజేశ్వర్ రావు, నరహరి బక్కిరెడ్డి, గాజుల మల్లయ్య గౌడ్, జంబుల రవీందర్ పటేల్, మంద సాంబయ్య, బుర్ర లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ కొరత సృష్టించినా,నిల్వలలో తేడా వచ్చినా కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 22 పల్లె వెలుగు ప్రతినిధి:** పంటలకు నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం నానో యూరియా వినియోగం, ఎరువులు సక్రమ సరఫరాపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార సంఘాల సీఈఓలు, ఇప్కో డీలర్లు తో ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రైతుల భద్రత, శాస్త్రీయ పద్ధతుల్లో సాగుకు ప్రోత్సాహం కల్పించే క్రమంలో నానో యూరియా వినియోగం పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులతో పాటు సహకార సంఘాల సీఈఓలను ఆదేశించారు.నానో యూరియా వాడకం వల్ల మొక్కల పెరుగుదల బాగా ఉంటుందని, కావాల్సిన పోషకాలు అందడంతో పాటు శక్తి పర్యావరణహితమైనదని తెలిపారు. రైతులు దానివల్ల వ్యయాన్ని తగ్గించుకొని అధిక దిగుబడి సాధించగలరని వివరించారు. ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు, ఉద్యాన, సహకార సంఘాల సీఈవోలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫీల్డ్ డెమో, గ్రామ సభల ద్వారా నానో యూరియా ప్రయోజనాలు రైతులకు తెలియజేయాలని సూచించారు. పురాతన విధానాలను మరిచి శాస్త్రీయ పద్ధతులను అవలంబించడమే రైతులకు మేలు చేస్తుందని, అందుకే ప్రతి రైతుకు ఈ సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డీలర్లు ప్రతి రోజు ఎరువుల నిల్వల స్టాకు బోర్డులో వ్రాయాలని తెలిపారు.యూరియా వ్యవసాయానికి కాకుండా ఇతర పనులకు మళ్లిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని రైతులు అపోహపడొద్దని తెలిపారు.యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వినియోగించినా, కృత్రిమ కొరత సృష్టించినా, నిల్వలలో తేడా వచ్చినా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎరువులపై రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 8977741771 లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము నంబర్ 7893098307 నంబరు కు కాల్ చేసి రైతులు సమాచారం ఇవ్వాలని సూచించారు. రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం ఎరువులు, విత్తన దుకాణాలు తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో 371 ప్రయివేటు డీలర్ దుకాణాలు, 10 సహకార సంఘాల ఎరువుల దుకాణాలు ఉన్నాయని సహకార, వ్యవసాయ అధికారులు తనిఖీలు చేస్తూ ప్రతి రోజు స్టాకు నిల్వలు ఈ పాస్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 3120 ఎకరాల్లో వరి, 90 వేలకుపైగా ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, ఆయా పంటలకు ఆగస్టు మాసం వరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరువు దుకాణాల యజమానులు దుకాణం ముందు తప్పనిసరిగా ఎరువుల నిల్వలపై బోర్డులు ఏర్పాటు చేయాలని ,అందరికీ తెలిసే విధంగా ఎరువుల వివరాలు ప్రదర్శించాలని, ఏరోజుకారోజు ఎరువుల స్టాక్ వివరాలను అబోర్డుపై నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా ఎరువుల విషయంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పీ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారి బాబు, సహకార అధికారి వాలియా నాయక్, మహదేవ పూర్ వ్యవసాయ శాఖ ఏడి శ్రీవాల్, కోరమండల్ జీఎం సర్వన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గారి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**అమనగల్ జూలై 22 (పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండల పరిధిలో గుమ్మళ్ల సందీప్ రెడ్డి కి లో గత నెలలో దురదృష్ట వశాత్తు ప్రమాదం జరిగింది దానికి కామినేని హాస్పిటల్ సర్జరీనిమిత్తం హాస్పిటల్ బిల్లులకు , కల్వకుర్తి %మీాూ% గారు శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సహకారం తో ప్రభుత్వం తరపున %జవీ=ఖీ% నిధులనుండి హాస్పటల్ ఖర్చుల నిమిత్తం 60,000 వేల రూపాయలు మంజూరు చేసి చెక్కు ఇవ్వడం జరిగింది ఇయొక్క కార్యక్రమంలో పాల్గొని భాగస్వామి అయినటువంటి వారు తాళ్ల రవీందర్ ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగం శీనయ్య గారు , గుమ్మళ్ల నవీన్ రెడ్డిలి గార్లు పాల్గొన్నారు నీ అందరు సద్వినియోగం చేసుకోవాలి అని ప్రభుత్వం తరుపున కోరడం జరిగింది

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి జులై 22 (పల్లె వెలుగు దినపత్రిక )**కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో బత్తుల యాదమ్మ మృతి చెందడం జరిగింది ఈ విషయం పడకల్ గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న %దీ=ూ% పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు 3000 రూపాయలు మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గొలుసుం శ్రీశైలం జల్లల నరసింహ బయ్యా కృష్ణయ్య విజయ్ కుమార్ చందు యాదయ్య పారేశా రాములు రమేష్ పెంటయ్య రామచంద్రయ్య యాదయ్య వెంకటయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని నేడు మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు...

**పల్లె వెలుగు దినపత్రిక** రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు 20 శాతం సీట్లను కేటాయించాలని రేవంత్ రెడ్డి గారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది...లి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు... రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేసిన అర్హత గల యువజన కాంగ్రెస్ నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చి సీట్ల కేటాయింపులోలి లిసముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది...



# విద్యతోనే విజయం, పేదవారి చదువుకు అండగా నిలచిన - ఉప్పల వెంకటేష్ అన్న గారు (ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు)



**కల్వకుర్తి జులై 22 వల్ల వెలుగు దినపత్రిక** కల్వకుర్తి మండలం ,మార్చలా గ్రామానికి చెందిన ఇమ్మడి ధనుష్ %ం/శీ% ఇమ్మడి నారాయణ 10 వ తరగతి పూర్తి చేసుకొని ఇంటర్మీడియట్ చదువుల కొరకై ఉప్పల వెంకటేశ్ అన్న గారినీ సహాయం కోరగా ఈరోజు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి మాజీ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ అన్న గారు హైదరాబాదులోని తన నివాసంలో 10,000(పదివేల రూపాయలు) ఆర్థికసాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్చాలా గ్రామ %దీ=ూ% పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు నిజాముద్దీన్ ,నారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎన్ఐ లేని పత్రికలపై వేటు

ఏపి టెల్ నెంబర్ లేకుండా పత్రిక లో ఊహాజనిత వార్తలు రాస్తే చర్యలు తీసుకోండి... పిఆర్‌జిఐ కఠిన ఆదేశాలు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కు ఆదేశాలు ..

**త్వరలో జిల్లా లకు ఉత్తర్వులు** ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం పై అ సత్య వార్తలు ప్రచురిస్తూ, దేశంలోని ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హరించే విధంగా కొన్ని %=చీ×% లేని పత్రికలు సత్య దూరం లేని వార్తలు ప్రచురించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ముఖ్యంగా

రెండు తెలుగు రాష్ట్రాల్లో అసంఖ్యాధికంగా పి డి ఎఫ్ పత్రికలు సోషల్ మీడియా ద్వారా ఫేక్ వార్తలు సృష్టిస్తున్నాయని వీటిపై చర్యలు తీసుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కృష్ణ జిల్లా సీనియర్ పాత్రికేయులు ఎస్ నరహరి నాగేశ్వర ప్రసాద్, న్యూ ఢిల్లీ అప్పీలు చేయగా ప్రెస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా సదరు పిర్యాదు పై లోతుగా అధ్యయనం చేసి %=చీ×% లేని పత్రికలపై వేటు కు రంగం సిద్ధం చేసింది కఠిన ఆదేశాలు జరీ చేస్తూ ఇక ముందు %=చీ×% లేని పత్రికల వార్తలను ప్రామాణికంగా తీసుకోవద్దని తప్పుడు వార్తలు ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలకు వెనుకాడబోవద్దని, అలాగే పత్రిక భాషలో వాడాల్సిన పదాలు పూర్తి స్థాయిలో పొందుపరిచి ఉత్తర్వులు జారీచేసింది దీని గమనించి రాష్ట్ర జిల్లా పౌరసంబంధాల అధికారులు పరిగణించాలని ఆర్ ఎన్ ఐ లేని పత్రికల పూర్తి సమాచారాన్ని సదరు జిల్లా పౌరసంబంధాల అధికారులు సేకరించి రాష్ట్ర కార్యాలయాలకు పంపాలని ఆదేశాలు జారీ చేశారు.

# ఉపాధ్యాయులు లేక గిరిజన విద్య అడవి పాలు

**చెంచు గిరిజన విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిన విద్య**
**శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో ఉపాధ్యాయులు లేక మూతపడిన పలు పాఠశాలలు**
**గిరిజన విద్యార్థులకు అందని మధ్యాహ్న భోజనం**
**చెంచు గిరిజన విద్యార్థుల ఆకలి కేకలు**
**గిరిజన విద్యార్థులను పట్టించుకోని అధికారులు**
**జానాల గూడెం ఇందిలేశ్వరం చెంచుగూడెం, గాజులపల్లి చెంచుగూడెంలలో ఉపాధ్యాయులు లేక మూతపడిన పాఠశాలలు**
**పలు ఆశ్రమ పాఠశాలల్లో కొన్ని సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక పదో తరగతి విద్యార్థుల అవస్థలు**
**ఉపాధ్యాయులను నియమించి,విద్యార్థులకు విద్యను,మధ్యాహ్నం భోజనం,ఉచిత విద్యా కానుకలు అందించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ డిమాండ్**

**ఆత్మకూరు జులై 22 వల్ల వెలుగు** నంద్యాల జిల్లా, శ్రీశైలం ఐటిడిఏ పరిధిలోని జానాలగూడెం,ఇందిరేశ్వరం చెంచుగూడెం,గాజులపల్లి గూడెం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు,ఉపాధ్యాయులు లేక మూతపడ్డాయని, ఉపాధ్యాయులను నియమించి,మూత పడిన పాఠశాలను తెరవాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ అధికారులను కోరారు.మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ శివపురం పాలెం చెరువు కొట్టాల చెరువు శ్రీశైలం ఆశ్రమ పాఠశాలల్లో కొన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, ఉపాధ్యాయులు లేక పలు పాఠశాలు మూత పడ్డాయని,విద్యార్థులు తల్లిదండ్రుల వెంట అడవిబాట పడుతున్నారని,చెంచు గిరిజన విద్యార్థులు విద్య కు దూరమౌతున్నారని,గిరిజన విద్యార్థుల ఆకలి కేకలు వినిపిస్తున్నాయని,ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, విద్యాకానుకలు,విద్యార్థులకు అందలేదని,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం చెంచు గిరిజనుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంది కానీ ప్రభుత్వ ఫలాలు వారికి సక్రమంగా అందటం లేదు. తరతరాలుగా చెంచు గిరిజనులకు వెంటాడుతున్న నిరక్షరాస్యత, అమాయకత్వం,తమ అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లలేని అమాయక పరిస్థితి,ప్రభుత్వ అధికారుల బాధ్యతారాహిత్యం, పర్యవేక్షణా లోపం, రకరకాల కారణాలవల్ల విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. గిరిజన విద్యార్థుల గురించి ఐటీడీఏ అధికారులు కానీ, జిల్లా ట్రైబల్ అధికారులు కానీ, స్థానిక విద్యాశాఖ అధికారులు కానీ పట్టించుకోవటం లేదు.కావునా అధికారులు వెంటనే స్పందించి జనాల గూడెం,ఇందిరేశ్వరం చెంచుగూడెం,గాజుల పల్లె చెంచుగూడెం లలో ఉపాధ్యాయులను నియమించి,విద్యను,విద్యా కానుకలు,మధ్యాహ్న భోజనం అందించి గిరిజన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన కోరారు.




# ఎమ్మార్పీఎస్ కమిటీ గ్రామ కార్యదర్శి మృతుని కుటుంబాన్ని పరామర్శ



**కల్వకుర్తి జులై 22 వల్ల వెలుగు దినపత్రిక** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ కార్యదర్శి ఏదుల అశోక్ మాదిగ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, జాతీయ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి గార్లు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అధైర్య పడవద్దు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో %దీజూ, వీ=ూూ% నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం పెట్టాలి

## పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్

**కల్వకుర్తి జులై 22 (పల్లె వెలుగు దినపత్రిక)** ఈరోజు (పి డి ఎస్ యు )ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూళ్లలో సమస్యలు తెలుసుకోవడానికి చేస్తున్న సర్వేలో భాగంగా కల్వకుర్తి %గ్రాుూ% బాయ్స్ స్కూల్లో సర్వే చేయడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం కూడ చేయడం జరిగింది.



# వైరల్ జ్వరాల కారణంగా ఎటువంటి మరణం సంభవించకూడదు

**జ్వరాలు సోకిన వారికి ముఖ్యంగా గర్భిణీలకు వెంటనే చికిత్స అందించాలి**
**వైరల్ జ్వరాల రాకుండా ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కలిగించాలి**
**వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మరణం సంభవిస్తే కఠిన చర్యలు- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరిక**

**ఏలూరు,చీఫ్ బ్యూరో జూలై , 22 వల్ల వెలుగు** జిల్లాలో వైరల్ జ్వరాల కారణంగా ఎటువంటి మరణం సంభవించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వైద్యాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై జిల్లా వైద్యాధికారులు, జిల్లాలోని ప్రాథమిక,సామజిక ఆరోగ్య కేంద్రాలు వైద్యాధికారులతో మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వంటి వైరల్ జ్వరాలు ప్రభలకుండా, వాటి బారిన ఎవరూ పడకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వైరల్ జ్వరాలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి తక్షణమే వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మలేరియా సోకిన గర్భిణీలకు వెంటనే చికిత్స అందించాలని, ప్రమాద పరిస్థితి వరకు వేచి ఉండకుండా వెంటనే దగ్గరలోని సామజిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఏమైనా మరణం సంభవిస్తే సంబంధింత వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో వైరల్ జ్వరాలు వ్యాప్తి అధికంగా ఉందని, వైరల్ జ్వరాలు ఎక్కువగా నమోదైన ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి ఆయా ఇళ్ల పరిసర ప్రాంతాలలో ప్రతీ ఇంటిని ఏఎన్ ఎం, ఆశా సిబ్బంది సందర్శించి ఫీవర్ సర్వే నిర్వహించి, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి గుర్తిస్తే వెంటనే వారిని ఆరోగ్య కేంద్రానికి తరలించి మెరుగైన చికిత్స అందించాలన్నారు. వైరల్ జ్వరాలు నియంత్రణకు అవి వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసర ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వ లేకుండా, మురుగునీరు లేకుండా చూడాలన్న అంశాలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లా వైద్య శాఖాధికారి, డివిజనల్ అధికారులు వైరల్ జ్వరాలు ఎక్కువగా నమోదైన గ్రామాలలోను, ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసి, పరిస్థితులను పరిశీలించాలన్నారు. దోమల నిర్మూలనకు ఫాగింగ్, మురుగుకాల్వలలో స్ప్రేయింగ్ చేయించాలని, మురుగు నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమల నిర్మూలనకు ఆయిల్ బాల్స్, గంబూషియా చేపలు వదలాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జె. అమృతం, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, ఎన్టీఆర్ ఆరోగ్య ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. రాజీవ్, జిల్లా మలేరియా నిర్మూలన అధికారి డా. ప్రసాద్, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.



# స్థానిక ఎలక్షన్లలో తప్పకుండా గెలుస్తాం-తల్లోజు ఆచారి




**కల్వకుర్తి జులై 22 ( పల్లె వెలుగు దినపత్రిక)** రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు బిజెపి నేత మాజీ జాతీయ బీసీ కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి కల్వకుర్తి పట్టణం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన మండల కార్యశాలలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తల్లోజు ఆచారి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధిస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మూడో స్థానానికి పడిపోయిందని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ప్రజల విశ్వాసం కోల్పోయిందని ఎట్టి పరిస్థితుల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లేయమని ప్రజలు తనకు ప్రత్యక్షంగా చెబుతున్నారని ఆచారి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేంద్ర గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద జిల్లా కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి పాక్స్ వైస్ చైర్మన్ శ్యామ్ సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి బోడ నరసింహ నర్సిరెడ్డి కిష్టారెడ్డి శక్తి కేంద్ర ఇంచార్జిలు భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు.







## నిరుద్యోగ యువత అన్ని రకాల పుస్తకాలు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలి. ములుగు జిల్లాలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా. రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూలై 22 యువతీ యువకులు జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహద పడతాయని, గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్ మహేందర్ జీల తో కలిసి జిల్లా కేంద్రంలో 25 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం ను, లైబ్రరీ బిల్డింగ్ లోపల 16.50 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, కొత్త గా నిర్మించిన టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్ ను మంత్రి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ** ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ ఎంత ముఖ్యమో జ్ఞానం పెంపొందించుకోవడం అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి చేరుకొని పుస్తక పఠన చేసుకునే అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు విద్యాలయాలు, లైబ్రరీలు ఎంతగానో దోహదపడతాయని, జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆరుబయట పుస్తక పఠనం చేయడానికి 10 లక్షల రూపాయలతో పలు రకాల చెట్లను పెంచడం, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టుట జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని రోడ్లను విస్తరణ పరచడానికి చర్యలు తీసుకోవడంతో పాటు కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్ ఆధునికరణ పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని తెలిపారు. గ్రంథాలయాలలో పుస్తక పఠన చేసి ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరు ఏదైనా ఒక రూపంలో సహకరించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చెయ్యాలని, పోటీ పరీక్షల సమయంలో మధ్యాహ్న భోజనం అందించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు నైపుణ్యం పెంపొందించుకోవడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నదని, ఇప్పటికే ఒక ఐటీ రంగం ములుగులో ఏర్పాటు కాగా మరో రెండు ఐటి రంగాలను ఏర్పాటు చేయడానికి నాలుగు కోట్ల రూపాయలతో భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలు పర్యాటకులు తెలిసే విధంగా జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి పొందుపరిస్తామని, ములుగును ప్రేమిస్తున్నా అనే నినాదాన్ని వెలుగులోకి తేవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన హంగులతో ఏర్పాటు చేయనున్న నూతన బస్టాండ్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న రియాజ్ మాట్లాడుతూ పుస్తక పఠన ద్వారానే ప్రతి ఒక్కరికి అన్ని విషయాలు తెలుస్తాయని, ములుగు జిల్లా అటవీ ప్రాంతం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి మంత్రి సీతక్క తీసుకున్న చర్యలు ఎంతో గొప్పవని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ములుగు జిల్లా నేడు ఇంత అభివృద్ధి చెందడానికి విద్యనే కారణమని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రం లో డి సి సి బ్యాంకు ములుగు బ్రాంచి నూతన ప్రాంగణ ప్రవేశం ను తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.అలివేలు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డి సి ఓ సర్దార్ సింగ్, డీసీసీబ్యాంక్ మేనేజర్ ఇంజపెల్లి తిరుపతి, తహసిల్దార్ విజయ భాస్కర్, డీసీసీబ్యాంక్ పాలక వర్గ సభ్యులు మాడుగుల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కక్కిరాల హరిప్రసాద్, దొంగల రమేష్,
కొండ నరేందర్, లోకల్ పాక్స్ చైర్మన్స్
బొక్క సత్తి రెడ్డి,కాసర్ల కుమార స్వామి,
పన్నాల ఎల్లారెడ్డి, డీసీసీబ్యాంక్ ఆఫీసర్స్
బ్యాంక్ సీఈఓ %వీణ%. వజీర్ సుల్తాన్,
జంపాల అశోక్, గంప స్రవంతి, బ్రాంచ్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ,వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్ , గ్రంథ పాలకులు బి సమ్మక్క, ప్రజా ప్రతినిధులు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట.







## - రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూలై 22 : రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రం లో రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్, 1000 మెట్రిక్ టన్ను నూతన గోదాం భవనంను రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు మంగపేట మండలంలో కొత్త కొత్త వ్యవసాయ పరికరాలతో వ్యవసాయ రంగంలో అత్యధిక దిగుమతిని సాధిస్తున్నారని మన ములుగు నియోజకవర్గం లో ములుగు మండలం పెద్ద మండలం గా ఉండే అది మల్లంపల్లి మండలం ఏర్పడ్డాగా చిన్నగా అయిపోయిందని దాని తర్వాత మంగపేట మండలం పెద్దదని ఇక్కడ ఎక్కువ శాతం రైతులు వ్యవసాయం మిర్చి, వరి పంటలు అత్యధిక దిగుమతి ఉంటుందని అన్నారు. రైతులకు చేతికొచ్చిన పంటను నిల్వ ఉంచుకొనుటకు రైతు వ్యవసాయ నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారం అందించడానికి డిసిసి చైర్మన్, మార్కెట్ చైర్మన్, వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం రాజుపేట గ్రామం లో ఎఫ్ఎస్‌సిఎస్ షాపింగ్ కాంప్లెక్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు మరియు డి సి ఓ సర్దార్ సింగ్, ఏపి ఓ వసంత రావు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

## సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేరళ మాజీ సీఎం కు నివాళులు.



కేసముద్రం, జులై 22 పల్లె వెలుగు కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్టు విప్లవ జ్యోతి కామ్రేడ్ వి ఎస్ అచ్యుతా నందన్ అకాల మరణానికి చింతిస్తూ ఆయన చిత్రపటానికి సిపిఎం ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం మండల కమిటీ విస్తృత స్థాయి సమావేశం మోడెం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు, ప్రజలు, రైతుల పక్షాన నిరంతరం వారి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ, వారి హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక జెండా ఎర్ర జెండా సిపిఎం పార్టీ అని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మిత్రపక్షాల ఆధ్వర్యంలో మూడవసారి అధికారంలోకి వచ్చి కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేస్తూ, సామాన్య ప్రజానీకంపై ధరల భారం మోపి, జిఎస్టి రూపంలో ప్రజాధనాన్ని దోచుకుంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రైతు రుణాలు గాని, ప్రజలు తీసుకున్న రుణాలు మాఫీ చేశారా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు అధికారం రాకముందు ఒక మాట, అధికారం వచ్చాక మరో మాట మారుస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి, ఇల్లు నిర్మించుకున్న వారందరికీ తక్షణమే బిల్లులు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను బలపరిచి వారి గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి చెట్టేబోయిన యాకయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సమక్షంలో సిపిఎం పార్టీలో చేరిన సందర్భంగా సిపిఎం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, కేసముద్రం మండల సిపిఎం పార్టీ నిర్మాణ బాధ్యులు ఆకుల రాజు, జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు జల్లే జయరాజ్, కావటి నరసయ్య, వేల్పుగొండ సావిత్ర, జాటోత్ వెంకన్న, తాడబోయిన శ్రీశైలం, బొబ్బల యాకూబ్ రెడ్డి, వివిధ గ్రామ శాఖల కార్యదర్శులు ముద్రకోల సారయ్య, జాన్పాటి జ్యోతి, బండి దర్గయ్య, గుగులోతు కేశ్య, గుండెల శారద, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## కల్వల జడ్.పి.హెచ్.ఎస్ లో దాశరధి కృష్ణమాచార్య శత జయంతి వేడుకలు.



కేసముద్రం, జులై 22పల్లె వెలుగు మహాకవి దాశరధి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలను మంగళవారం కల్వల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథి చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వం పైన నిప్పులు చెరిగిన ధీశాలి, నా తెలంగాణ కోటి రత్నాల వీణ అంటూ చాటి చెప్పిన దార్శనికుడు, నిర్బంధాలకు వెరవకుండా నిలబడి పోరాడిన దాశరధి కృష్ణమాచార్య కలంతో సమాజాన్ని జాగృతం చేసిన ఉద్యమశీలి దాశరథి అని కొనియాడారు. మానుకోట ఒడిలో చిన్న గూడూరు బడిలో ఎదిగిన పోరు బిడ్డ, ఆ మహనీ యుడు తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాచకొండ ఏకాంబరం, బేతి సత్యనారాయణ, తండ సదానందం, వి నాగేందర్, రాగి బిక్షపతి, ఎం యాకాంబరం, వి.రాజేంద్ర చారి, బాల షోరెడ్డి, మార్గం శ్రీనివాస్, జుబేర్ అలీ, కె.పార్వతి, వి రాము, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, జి.నాగరాజు, ఏ.లింగయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దాశరథికి నివాళులర్పించిన తెలంగాణ జాగృతి నాయకులు.

కేసముద్రం, జులై 22(పల్లె వెలుగు మంగళవారం తన రచనలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జన్మదినం సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలోని దాశరథి జన్మించిన చిన్నగూడూర్ మండల కేంద్రంలో దాశరథి కృష్ణమాచార్య విగ్రహానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, తెలంగాణ జాగృతి జిల్లా యూత్ అధ్యక్షులు గంధసిరి వేణు, టీజేఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు గిరగాని శ్యామ్ గౌడ్, చిన్నగూడూర్ మండల బిఆర్ఎస్ నాయకులు బొమ్మకంటి వెంకట్ గౌడ్, నరేష్, లింగన్న, జంపాల సోమన్న, కుమ్మరికుంట్ల సత్యనారాయణ, సతీష్, తెలంగాణ ఉద్యమకారులు చిత్తారి సోమన్న తదితరులు ఉన్నారు.

## దాశరథిపై శతజయంతి శతాంజలి కవిత రచించిన డాక్టర్ అశోక్ పరికిపండ్ల.

కేసముద్రం, జులై 22(పల్లె వెలుగు

నాతెలంగాణ ప్రజల కోటి రతనాల హృదయ తంతులను మీటి.......
దోపిడీ పాలనపై అలుపెరుగని పోరు సలిపిన ఉద్యమకారుడు.
అన్యాయంపై అక్షర శస్త్రాలను ఎక్కుపెట్టిన విలుకాడు.
నిజాం భూస్వామ్య పాలనపై నిప్పులు చెరిగిన అగ్నిధార.
నా పేరు ప్రజా కోటి నా ఊరు ప్రజా వాటి అంటూ.......
భూమికోసం, భుక్తి కోసం బానిసత్వ విముక్తి కోసం నిజాంపై పోరాడిన అక్షరయోధుడు..
సాంప్రదాయ, గేయ, ప్రణయ, ప్రళయ కవిత్వంతో అక్షర నక్షత్రాల సృష్టికర్త.......
తెలుగు సంస్కృతి వారసుడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవి..సామాజిక వైద్యులు...... చిత్ర పరిశ్రమ, లలిత గేయాల కీర్తిశిఖరుడు..
అగ్నిధార, రుద్రవీణతో మహా బోధిగా.....
ఆలోచనలోచనాలతో తిమిరంతో సమరం చేసి ప్రతి వారి కంటిపాపలో నిలిచిపోయిన కవితా పుష్పకం......
పునర్నవంతో వాగ్దానం చేసిన మహాంద్రోదయం.....
నిజాం నిరంకుశ పాలనపై
నిప్పుల అగ్ని ధార కురిపించిన కవితాచార్యులు...
దాశరధి కృష్ణమాచార్యులు...
మీకు శతాంజలులు...

మంగళవారం మహాకవి దాశరధి కృష్ణమాచార్యులు శత జయంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ హోమియోపతి వైద్యులు, ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ శత జయంతి శతాంజలులు అనే కవితను రాసి దాశరథికి నివాళు లర్పించారు.





## పీర్ల జార్తలో పాల్గొన్నటిడిపి సీనియర్ నాయకుడు భార్గవరామ్ పెద్దమ్మ తల్లికి కాయ కర్పూరం సమర్పించి తల్లి దీవెనలు అందుకున్న భార్గవ్ రామ్

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 22 పల్లె వెలుగు దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో పీర్ల జర్తలకార్యక్రమంలో పాల్గొని పాతేహలు చేసిన టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ గోవిందిన్నే గ్రామానికి చేరుకోగానే దొర్నిపాడు మండల టిడిపి నాయకులు గ్రామ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ఆయనపీర్లకు పాతేహాలు సమర్పించారు. అలాగే గ్రామంలోని మూల పెద్దమ్మ తల్లిని టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ దర్శించుకున్నారు పెద్దమ్మకు కాయ కర్పూరం సమర్పించి పెద్దమ్మ తల్లి దీవెనలు అందుకున్నారు.



# టిడిపి నాయకుడు మృతి..

## సంతాపం తెలిపిన టిడిపి నాయకులుభార్గవ్ రామ్



ఆళ్లగడ్డ(చాగలమర్రి) ప్రతినిధిజూలై 22 పల్లె వెలుగు మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఆర్యవైశ్య కాలనీ మెయిన్ బజార్ నివాసి టిడిపి పార్టీ నాయకుడు భూమా కుటుంబ అభిమాని తుమ్మంద్రు గురు ప్రసాద్ రావు మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి యువ సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ మృతదేహం పై పూలమాలలు వేసి ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తాము వెన్నంటి ఉంటామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. భార్గవ్ రామ్ వెంట టిడిపి నాయకులు సల్ల నాగరాజు , కార్యకర్తలు , భూమా అభిమానులు ఉన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com